మనం గోదావరి జిల్లాలు

సోమవారం | 1 | జనవరి | 2018 | పేజీలు : 12





2017ను కాలగర్భంలో కలిపేస్తూ
కొత్త సంవత్సరం 2018కి
స్వాగతం
పలుకుతూ
కేరింతలతో
స్వీట్లు
పంచుకుంటూ..
అరమోడ్పు కన్నులతో గ్లాసులు కలుపుకుంటూ, పరస్పరం హ్యాపీ న్యూ ఇయర్ చెప్పకుంటూ యువతీ యువకులు, ఆపై వయసువారు అర్ధరాత్రి పన్నెండు గంటలు కాగానే ఉల్లాసంలో, ఉత్సాహంలో తేలియాడారు. ఇళ్లల్లో, పబ్బుల్లో, క్లబ్బుల్లో, రోడ్లపైన, వీధుల్లోనూ నూతనోత్తేజంతో అంబరాన్ని తాకేలా ఉద్వేగభరితంగా చిందులేశారు. పాటలతో, డ్యాన్సులతో, మైమరచిపోయారు. పల్లెల్లో, పట్నాల్లో, నగరాల్లో, పాతకు పాతరగా, కొత్తకు జాతరగా సాక్షాత్కరించిన సన్నివేశమిది.

మరోవంక.. ఇవేవీ పట్టనట్టు రోజువారీగా ఉండే రేపటి గురించిన చింతతో బడుగు జీవుల ఆవాసాలు పొద్దుగూకిన కొద్దిసేపటికే చలిపులి బారిన పడకుండా ముడుచుకుపోయి నిశ్శబ్దంగా నిద్రలోకి జారుకున్నాయి. రెండు విభిన్న దృశ్యాలను అర్ధరాత్రి ఆవిష్కరించే కొత్త సంవత్సరం 2018 ఈ సారైనా అందరినీ సంతోషపరిచి, ఆనందాన్ని పంచాలని ఆశిద్దాం..!



జిల్లాను స్వచ్ఛ భారత్‌గా తీర్చిదిద్దుదాం

రాష్ట్రదేవాదాయశామంత్రి పైడికొండల మాణిక్యాలరావు

..వివరాలు 12లో

10 కోట్ల వ్యయంతో ఆర్థికశాఖ కార్యాలయ నిర్మాణం

సెంటర్‌స్ప్రెడ్‌లో



జన్మభూమికి ప్రత్యేకాధికారులు

జిల్లా కలెక్టర్ డా. కాటంనేని భాస్కర్

ఏలూరు మనం న్యూస్ బ్యూరో : జిల్లాలో జనవరి 2 నుండి 11వ తేదీ వరకూ నిర్వహించే జన్మభూమి కార్యక్రమానికి ఏలూరు నగరంతోపాటు మిగిలిన 8 మున్సిపాల్టీలకు ప్రత్యేకాధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టరు డా. కాటంనేని భాస్కర్ ఉత్తరువులు జారీ చేసారు. ఏలూరు నగరపాలక సంస్థకు డిప్యూటి కలెక్టరు కరుణకుమారి, భీమవరం మున్సిపాల్టీకు ఆగ్రోనమి డిడిఏ టి. సుధారాణి, జంగారెడ్డిగూడెం నగరపంచాయతీకి డివిజనల్ పంచాయతి అధికారి వై. అమ్మాజీ, కొవ్వూరునకు డ్వామా ఏపిడి ఎస్‌వివి. సత్యనారాయణబాబు, నరసాపురంనకు లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ ఎం. వెంకట్రావు, నిడదవోలునకు డిప్యూటి చీఫ్ ఇన్స్ పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఎం.మోహనరావు, పాలకొల్లునకు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనరు సిహెచ్? దుర్గాప్రసాద్, తాడేపల్లిగూడెంనకు వ్యవసాయ శిక్షణా కేంద్రం డిడి జాగ్గారావు, తణుకు మున్సిపాల్టీకి వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టరు ఎం. పార్ధసారథి లను నియమించారు.

జన్మభూమి సందర్భంగా కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు

జిల్లాలో జనవరి 2వ తేదీ నుండి 11వ తేదీవరకూ నిర్వహించే జన్మభూమి కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించేందుకు కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోలు రూమ్‌ను ఏర్పాటు చేస్తూ జిల్లా కలెక్టరు డా. కాటంనేని భాస్కర్ ఉత్తరువులు జారీ చేసారు. ఈ కంట్రోలురూమ్‌లో జిల్లాలోని 15 నియోజవర్గాల వారీగా జన్మభూమి కార్యక్రమం సంబంధించి రోజూవారీ కార్యక్రమ నిర్వాహణావివరాలను ఆయా నియోజకవర్గాల్లోని మున్సిపాల్టీలు మండలాల నుండి సేకరించేందుకు 15 మంది అధికారులను, సిబ్బందిని నియమించారు. కొవ్వూరు, నిడదవోలు నియోజకవర్గాలనుండి సమాచార సేకరణకు సిపివో కార్యాలయ స్టాటిస్టికల్ ఆఫీసరు కె. శ్రీనివాసరావు, ఆచంట, పాలకొల్లు, నియోజకవర్గాలకు డిప్యూటి స్టాటిస్టికల్ ఆఫీసరు సిహెచ్. కేశవరావు, నరసాపురం, భీమవరం నియోజకవర్గాలకు ఎన్. దుర్గాదేవి, ఉండి, తణుకులకు స్టాటిస్టికల్ ఆఫీసరు కె. బదరీనారాయణ, తాడేపల్లిగూడెం, ఉంగుటూరు నియోజకవర్గాలకు డ్వామా కార్యాలయంకు చెందిన పిబి. శ్రీనివాస్, దెందులూరు, ఏలూరు నియోజకవర్గాలకు డిఆర్‌డిఏ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ వివికె, సత్యనారాయణ , గోపాలపురం, పాలకొల్లు నియోజకవర్గాలకు డిప్యూటి స్టాటిస్టికల్ ఆఫీసరు సిహెచ్. సత్యనారాయణ, చింతలపూడి నియోజకవర్గానికి డ్వామా కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎస్ఎస్. బాలభాను లను నియమించారు. కంట్రోలు రూమ్ పర్యవేక్షణకు సిపివో కార్యాలయ డిప్యూటి డైరెక్టరు టి. సురేష్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టరు ఎల్. అప్పలకొండ లను నియమించారు. ఈ కంట్రోలు రూమ్ జిల్లా ప్రణాళికాధికారి బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు.

జిల్లాలో 48 మండలాలకు ప్రత్యేకాధికారులు : జిల్లాలో జనవరి 2 నుండి 11వ తేదీ వరకూ నిర్వహించే జన్మభూమి కార్యక్రమానికి జిల్లాలోని 48 మండలాలకు ప్రత్యేకాధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టరు కాటంనేని భాస్కర్ ఉత్తరువులు జారీ చేసారు. జిల్లాలో ఆచంట మండలానికి పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు ఎం. గణపతి, ఆకివీడు పరిశ్రమల కేంద్రం డిప్యూటి డైరెక్టరు వి. ఆదిశేషు, అత్తిలి మండలానికి కెవిఐబి అసిస్టెంట్ డైరెక్టరు ఎస్. వెంకటేశ్వరరావు, భీమడోలుకు గృహనిర్మాణసంస్థ పిడి శ్రీనివాసరావు, భీమవరంకు మత్స్యశాఖ డిప్యూటి డైరెక్టరు కె.ఫణిప్రకాష్, బుట్టాయిగూడెంకు ఏడి మైన్స్ సి. మోహనరావు, చాగల్లుకు వ్యవసాయ శాఖ డిప్యూటి డైరెక్టరు పిఎల్. వరలక్ష్మి, చింతలపూడికి డిఆర్‌డిఏ పిడి శ్రీనివాస్, ద్వారకాతిరుమల ఉద్యానశాఖ ఏడి2 పి. బాలాజీకుమార్, దెందులూరుకు కెఆర్‌సి డిప్యూటి కలెక్టరు వి. శైలజ, దేవరపల్లికి కొవ్వూరు వ్యవసాయ శాఖ ఏడి ఎస్‌జెవి. రామ్మోహన్ యలమంచిలికి పాలకొల్లు వ్యవసాయ శాఖ ఏడి ఎల్‌బివి. సత్యనారాయణ, ఏలూరుకు జిల్లా ఉపాధికల్పనా అధికారి ఆర్.రవికుమార్, గణపవరంకు డిఎస్‌ఓ సయ్యద్ యాసిన్, గోపాలపురంకు పోలవరం డిప్యూటి కలెక్టరు పి. శ్రీనివాసరావు, ఇరగవరంకు హేండ్ లూమ్స్ ఏడి బి. ధనంజయరావు, జంగారెడ్డిగూడెంకు టెరిటోరియల్ డిఎఫ్ఓ ఎన్. నాగేశ్వరరావు, జీలుగుమిల్లినకు ఏపిఎంఐపి పిడి కె. షాజానాయక్, కామవరపుకోటకు సోషల్ ఫారెస్టరీ డియఫ్ఓ ఎం. శ్రీనివాస్, కాళ్లకు ఎస్‌సి కార్పోరేషన్ ఇడి కె. రమేష్, కొవ్వూరుకు ఇందిరాసాగర్ స్పెషల్ డిప్యూటి కలెక్టరు పద్మావతి, కొయ్యలగూడెంకు కెఆర్‌పురి వ్యవసాయ శాఖ ఏడి కె. కమలాకరశర్మ, లింగపాలెంకు డ్వామా పిడి గణేష్ కుమార్, మొగల్తూరుకు భీమవరం డివిజినల్ కోపరేట్ అధికారి మురళీకృష్ణ, నల్లజర్లకు జంగారెడ్డిగూడెం క్లస్టర్ డ్వామా ఏపిడి టి. నాగరాజు, నరసాపురంకు సెట్‌వెల్ సిఇఓ సిహెచ్. సుబ్బారెడ్డి, నిడదవోలుకు జిల్లా సహకార శాఖాధికారి భగవాన్, నిడమర్రుకు తాడేపల్లిగూడెం వ్యవసాయ శాఖ ఏడి పి. మురళీకృష్ణ, పాలకోడేరుకు ఏలూరు డివిజినల్ కోపరేటివ్ అధికారి ఏడివి. ప్రసాద్, పాలకొల్లుకు బిసి కార్పోరేషన్ ఇడి ఎన్. పుష్పలత, పెదపాడుకు పశుసంవర్ధక శాఖ జేడి జి. విజయమోహన్, పెదవేగికి డిఇఓ పెంటపాడుకు ఉద్యానశాఖ డిడి టివి. సుబ్బారావు, పెనుగొండకు మార్కెటింగ్ వ్యవసాయ శాఖ ఏడి కె. రమేష్, పెనుమంట్రకు సోషల్ వెల్ఫేర్ డిడి జెఆర్. లక్ష్మీదేవి పెరవలికి జిల్లా బిసి సంక్షేమాధికారి లక్ష్మీప్రసాద్, పోడూరుకు డిసిఏఓ టిబిఎంఎం కుమార్; తాడేపల్లిగూడెంకు డిపివో ఎంవి. రమణ, తాళ్లపూడికి వ్యవయసాయ శాఖ జేడి గౌసియాబేగం, తణుకుకు అసిస్టెంట్ క్రేన్ కమిషనరు ఏ. సీతారామారావు, ఉండికి డిఎన్‌డిఓ సయ్యద్ అబ్దుల్ అజీజ్, ఉంగ్రాజవరంకు డిప్యూటి కమిషనరు లేబర్ యం రామారావు, ఉంగుటూరు భూగర్భజలశాఖ డిడి ఎన్. రంగారావు, వీరవాసరంకు భీమవరం వ్యవసాయ శాఖ ఏడి ఎన్. శ్రీనివాసరావు, కుకునూరుకు ట్రైబల్ వెల్ఫేర్ స్పెషల్ డిప్యూటి కలెక్టరు సిహెచ్. వెంకటేశ్వరరావు, వేలేరుపాడు మండలానికి ఐటిడిఏ ప్రాజెక్టు వ్యవసాయాధికారి కె. ఆనందకుమార్‌లను నియమిస్తూ జిల్లా కలెక్టరు ఉత్తరువులు జారీ చేశారు. జన్మభూమి కార్యక్రమానికి నియమించిన మండల ప్రత్యేకాధికారులంతా సంబంధిత మండల బృందాలతో సమన్వయం చేసుకుని రోజూవారీ కార్యాచరణను సమర్ధవంతంగా అమలు చేసి సంబంధిత నివేదికలను ఎప్పటికప్పుడు అందించాలన్నారు.

నగరాన్ని పరిశుభ్రంగా ఉంచండి

చెత్త సేకరణ నూరు శాతం పూర్తి చేయండి

ఏలూరు మేయరు షేక్ నూర్జహాన్



మనం ఏలూరు సిటీ : ఏలూరు నగరాన్ని పరిశుభ్రనగరంగా తీర్చిదిద్దేందుకు ఇంటింటా చెత్త సేకరణ కార్యక్రమాన్ని నూరుశాతం విజయవంతం చేయాలని ఏలూరు మేయరు షేక్ నూర్జహాన్ కోరారు. ఏలూరు కార్పోరేషన్ కార్యాలయంలో వాహనాలపై స్టిక్కర్లు అంటించి ప్రజలను చైతన్యపరిచే స్వచ్ఛభారత్ స్టిక్కర్లను మేయరు విడుదల చేసారు. ఈ సందర్భంగా నూర్జహాన్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతే ప్రధాన ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని, ఏలూరు నగర ప్రజలే బ్రాండ్ అంబాసిడర్లుగా దేశానికి ఆదర్శంగా నిలవాలని మన పరిసరాలను పరిశుభ్రంచేస్తే అంటువ్యాధులను నిర్మూలించ వచ్చునని షేక్ నూర్జహాన్ చెప్పారు. రోడ్లపై, మురుగుకాల్వల్లో చెత్త వేయకుండా ప్రతీ ఒక్కరూ ఇళ్లలోని ఇళ్లలోని చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా భద్రపరిస్తే పారిశుద్ధ్య సిబ్బంది ఇంటింటా చెత్త సేకరించే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని ఇది ఇప్పటికే 70 శాతం విజయవంతం అయ్యిందని భవిష్యత్తులో ప్రతీ ఒక్కరూ చెత్త రహిత నగరంగా ఏలూరును తీర్చిదిద్ది ఆరోగ్యనగరంగా ఏలూరు ఒక బ్రాండ్ అంబాసిడర్‌గా తీర్చిదిద్దాలని నూర్జహాన్ కోరారు. సమాజంలో సరైన అవగాహన కల్పిస్తే ప్రజల్లో మార్పు కనిపిస్తుందని ఇంటింటా మరుగుదొడ్ల నిర్మాణం వలన నేడు రోడ్లపై బహిరంగ మలవిసర్జన చేసేవారి సంఖ్య లేకుండా పోయిందని ఇదే విధానాన్ని మరింత పట్టిష్టవంతంగా అమలు చేసి బహిరంగ మలవిసర్జన లేనిగరంగా తీర్చిదిద్దుటకు అంతా సహకరించాలని ఆమె కోరారు. కమిషనరు మోహనరావు మాట్లాడుతూ ప్రజల్లో అవగాహన పెంచడం వలన పరిసరాల పరిశుభ్రత సాధ్యపడుతుందని భవిష్యత్తులోకూడా రోడ్లపై చెత్త కనిపించకుండా చేయగలిగినప్పుడే సమాజం ఆరోగ్యవంతంగా జీవించగలదని చెప్పారు.

స్థిరాస్తి రిజిస్ట్రేషన్‌లు ఆన్‌లైన్‌లో

ఆస్తుల రిజిస్ట్రేషన్ ఆన్‌లైన్‌లో నేటి నుండి అమలు

మనం ఏలూరు సిటీ : స్థిరాస్థుల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆన్‌లైన్ విధానాన్ని జనవరి 1 నుండి అమల్లోకి తీసుకురానుంది. ఇంతకు ముందు ఎక్కడనుండైనా ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకునే పద్దతిని మరికాస్త సులువు చేసి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ పద్దతిని ప్రవేశపెట్టింది. ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఇకపై మధ్యవర్తులు (బ్రోకర్లు దస్తావేజు లేఖర్లు) అవసరం లేదు. కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్నవారు తమ ఇంటి నుండే దస్తావేజులు కంప్యూటర్‌లోనే పూర్తి చేసి ప్రభుత్వానికి ఆన్‌లైన్‌లోనే ఫీజు చెల్లించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను ముగించవచ్చు. అవసరమైన పత్రాలను రిజిస్ట్రేషన్ శాఖ సూచించిన ప్రకారం అప్‌లోడ్ చేసి ఆ పైన రిజిస్ట్రార్/సబ్ రిజిస్ట్రార్ సూచించిన టైమ్‌కు వెళ్ళి ఒరిజినల్స్ చూపించి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవచ్చు.

దస్తావేజుల నమూనాలు

రిజిస్ట్రేషన్ శాఖ ఇప్పటికే రిజిస్ట్రేషన్.ఏపి.జీవోవి.ఇన్‌లో దస్తావేజుల నమూనాలను అప్‌లోడ్ చేసింది. ఆ సైట్ తెరువగానే రిజిస్ట్రేషన్ ప్రక్రియకు అవసరమైన అంశాలు ఉంటాయి. తాము కొనుగోలు చేయనున్న ఆస్తి తాలూ కు వివరాలు, పేర్లు, సర్వే నెంబర్ ఇతరేత్ర సమాచారం ఖాళీల్లో నింపి అవసరమైన లింకు డాక్యుమెంట్లు, ఫోటోలు వగైరా అప్‌లోడ్ చేయాలి. తదుపరి రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్ళి సంతకాలు, వేలిముద్రలు వేసి రిజిస్ట్రేషన్ ప్రక్రియను ముగించుకోవాలి.

ఇరిగేషన్ ఏఈకి ఘనసన్మానం



మనం ఏలూరు సిటీ : ఏలూరు కాలువ ఏఈ షేక్ హుస్సేన్ రిటైర్‌మెంట్ ఫంక్షన్, సన్మాన సత్కార సభ ఏలూరు పశ్చిమ లాకుల వద్ద ఘనంగా నిర్వహించారు. అభినందన సభకు అతిధిగా విచ్చేసిన ఇంజినీర్స్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్, ఇంజినీర్ల సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి దేవరకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నీటి లభ్యత ఎక్కువుగా ఉన్న తరుణంలో కూడా కృష్ణా ఏలూరు కాల్వ ద్వారా పశ్చిమగోదావరి జిల్లాకు పూర్తి ఆయకట్టుకు నీరందించి విశిష్ట సేవలందించిన హుస్సేన్‌ను ఘనంగా సత్కరించారు. విజయవాడ కెఇ సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వెంకట కుమార్ మాట్లాడుతూ హుస్సేన్ ఏఇని స్ఫూర్తిగా తీసుకొని నూతనంగా ఏఇ బాధ్యతలు స్వీకరించిన భగమతి సేవలందించి నీటి పారుదల పరంగా అభివృద్ధి పథంలో కృషి చేయాలని కోరారు. ఏఇలు కోలా శ్రీనివాస్, శ్రీనివాస్, ఎన్‌జివో నాయకులు రమేష్, ఇన్‌ఛార్జి అసిస్టెంట్ గణేష్, ఇరిగేషన్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఎంపీ మాగంటి

మనం ఏలూరు సిటీ : ఏలూరు యంపి మాగంటి బాబు నూతన సంవత్సర సందర్భంగా ఏలూరు రామచంద్రరావుపేటలోని యంపి కేంపు కార్యాలయంలో జనవరి 1వ తేదీ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం వరకూ ప్రజలకు అందుబాటులో ఉంటారు. గత ఏడాదికాలంలో మెట్టప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడానికి అనేక సేద్యపునీటి ప్రాజెక్టులను విజయవంతంగా అమలు చేసినట్లే 2018 డిశంబరు నాటికి పోలవరంతోపాటు చింతలపూడి, తాడిపూడి, పోగొండ, యర్రకాల్వ, తమ్మిలేరు, తదితర సేద్యపునీటి ప్రాజెక్టు పనులను పూర్తి చేసి రైతులకు సమృద్ధిగా సాగునీరు అందిస్తామని మాగంటి బాబు ఒక ప్రకటనలో తెలిపారు. రైతు సంక్షేమమే తెలుగుదేశం ప్రభుత్వ ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్నామని పోలవరం ప్రాజెక్టుకు ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రధాని మోడి సారధ్యంలో ఈప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా తీర్చిదిద్ది భావితరాలకు ఒక బంగారు కానుకగా ఇవ్వడానికి మోడి సిద్ధంగా ఉన్నారని మాగంటి బాబు చెప్పారు. పేదప్రజల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తూ మరోవైపు అభివృద్ధి రంగంలో కీలకపాత్ర పోషిస్తున్నామని మాగంటి బాబు చెప్పారు.

పండుగలా జన్మభూమి

కాట్రేనికోన, మనంన్యూస్ : జనవరి 2వ తేది నుండి 11వ తేది వరకు జరగనున్న జన్మభూమిమాఊరు కార్యక్రమాన్ని టిడిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు బాధ్యతగా తీసుకుని పనిచేసి గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొనేలా కార్యక్రమాలు విజయవంతం చేసేందుకు కృషి చేయాలని జడ్‌పిటిసి నాగిడి నాగేశ్వరరావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు పిలుపునిచ్చారు. జన్మభూమి కార్యక్రమాన్ని పురస్కరించుకుని కొత్త పించన్లు, రేషన్‌కార్డులు అందించడం జరుగుతుందని, ప్రజలకు తెలియ పరచి ప్రజల్ని చైతన్యపరచి వారంతా జన్మభూమి సభల్లో పాల్గొనేలా చూడాలన్నారు. అదేవిధంగా



మండలంలోని ప్రజానికానికి తెలుగుదేశం పార్టీ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేస్తున్నట్లు నాగిడి నాగేశ్వరరావు, నడింపల్లి



సుబ్బరాజులు తెలిపారు. 2017 కంటే 2018లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో మండలాన్ని ముందంజలో ఉంచేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వాసంశెట్టి నాగేశ్వరరావు, విత్తనాల నాగశ్రీనివాసరావు, పాకలపాటి రవీన్, బొక్కా చిన్నా, గుత్తుల సూరిబాబు, కోటిపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పూర్తి నాణ్యతా ప్రమాణాలతోనే రోడ్డు నిర్మాణం

కాట్రేనికోన, మనంన్యూస్ : ఉప్పలగుప్తం మండలం రాజుపాలెం నుండి కాట్రేనికోన మండలం గచ్చకాయలపొర మధ్య నూతనంగా నిర్మిస్తున్న రోడ్డును పూర్తిస్థాయి నాణ్యతా ప్రమాణాలతో నిర్మిస్తున్నట్లు పంచాయితీ రాజ్ జెఇ రాంబాబు తెలిపారు. రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన ఆయన రోడ్డు నిర్మాణంకు సంబంధించి విషయాలను తెలిపచేసారు. నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు ఆధునిక ప్రమాణాలతో నిర్మిస్తున్నామని, వెట్ మిక్స్‌డ్ పద్ధతి(డబ్ల్యుఎంఎం) ద్వారా 10 ఎంఎం, 20 ఎంఎం, 40 ఎంఎం, మెటల్, చిప్స్, స్టోన్‌డస్ట్ వగైరా కలిపిన మిశ్రమంతో పూర్తిస్థాయి పర్యవేక్షణలో రోడ్డు నిర్మాణపనులు చేపట్టామన్నారు. రోడ్డు బాగా గట్టిపడే విధంగాను, ప్రయాణం చేసేటప్పుడు బురద పైకి లేవకుండా ప్రతిరోజు నీటితో రోడ్డును తడిపించడం జరుగుతుందన్నారు. తొందరలోనే బిటి రోడ్డు వేసేలా కాంట్రాక్టరుతో మాట్లాడి చర్యలు తీసుకుంటున్నామన్నారు. తారు వేయక మునుపు మెటల్ రోడ్డు ఎంత ఎక్కువకాలం బాగా గట్టిపడి ఉంటే అంత ఎక్కువకాలం రోడ్డు మన్నే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. రోడ్డు ప్రక్కలకు జారిపోకుండా వేసవి కాలంలో రిటైనింగ్ వాల్ కట్టేలా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇన్ని జాగ్రత్తలతో నూతనంగా నిర్మించిన రోడ్డు నాణ్యతా విషయంలో ఎక్కడా రాజీపడే ప్రశక్తే లేదన్నారు.

థర్టీ ఫస్ట్ హడావిడి

పెనుగొండ రూరల్ (సిద్ధాంతం), డిసెంబరు 31, మనం న్యూస్:



పెనుగొండ మండలంలో డిసెంబరు థర్టీఫస్ట్ హడావిడి ఎంతో కోళాహలం సంతరించుకుంది. ముఖ్యంగా పెనుగొండ మండలంలో సిద్ధాంతం, వడలి, పెనుగొండ గ్రామంలో వివిధ స్వీట్స్ షాపుల్లోనూ. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ముగ్గుల కోశం రంగుల అమ్మే షాపులు, మాంసాహారులకైతే లెక్కలేనన్ని ప్రత్యేక పాలావ్ దుఖానాలు వివిధ సెంటర్లలో మంచి అమ్మకాలతో జనంతో కిటకిటలాడుతూ కనిపించాయి. ఇంకా కొత్త సంవత్సరం 2018తో ప్రత్యేకంగా తయార్ చేసిన కేకులు కూడా ఎక్కువగా అమ్ముడైపాయాయి. మొత్తం మీద పల్లెట్టూలల్లో ఈ డిశంబర్ థర్టీఫస్ట్ ప్రజలంతా తమ తమ పరిధిలో





ఎంతో ఉత్సాహంతో కోళాహాలంగా గడిపి 2017కి వీడ్కోలు పలికారు.

స్వచ్ఛపక్వడా కార్యక్రమం



తాళ్ళపూడి మనం న్యూస్ : రాజమండ్రి ఓ.ఎన్.జి. సి.ప్రభుత్వ రంగ సంస్థ ఆధ్వర్యంలో లో మన ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు గ్రామాలలో స్వచ్ఛేకార్యక్రమాలను చేయడం ద్వారా మహాత్మాగాంధీ కలలుకన్న గ్రామస్వరాజ్యం సాధించే క్రమంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాట్లు ఓ.ఎన్.జి. సి.జనరల్ మేనేజర్ టి.విజయ్ కుమార్ తెలిపారు.దీనిలో భాగంగా తాళ్ళపూడి మండలంలోని పెద్దేవం గ్రామంలో ఆదివారం సాయంత్రం సుమారు 200 దుపట్లను పంచడం జరిగింది.కొవ్వూరు మండలం పెనకల మెట్ట గ్రామంలో 150 దుపట్లను పంపిణీ చేశారు.పంచాయతీ పారిశుధ్య కార్మికులను గుర్తించి వారిని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. గ్రామాల స్వచ్ఛతలో వీరి పాత్ర మెచ్చుకోదగినది అని ఓ.ఎం.జి. సి.డిప్యూటీ జనరల్ మేనేజర్ మరియు కార్యక్రమ కో-ఆర్డినేటర్ బి .రత్నం తెలిపారు. ఓ.ఎం.జి. సి సంస్థ చేస్తున్న ఈ స్వచ్ఛపక్వడా కార్యక్రమాన్ని స్థానికులు పాటురి సూరయ్య మాస్టర్,బట్టు సుబ్బారావు, తిగిరిపల్లి ప్రసాద్,కండవల్లి అంతుర్వేది,న్యాయ వాది కవల నాగేశ్వరరావు లు అభినందించారు.

నరసాపురం లాకుపేటలో భారీ అగ్నిప్రమాదం



మంటల్లో దగ్ధమైన ఎలక్ట్రికల్ గృహోపకరణాలు

నరసాపురం, మనం న్యూస్: నరసాపురం పట్టణంలోని 1వార్డు లాకుపేటలో ఆదివారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి నరసాపురం అగ్నిమాపకశాఖ అధికారి అందే రామకృష్ణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని 1వ వార్డుకు చెందిన కటకం శెట్టి ముత్యాలరావు నివాసంలో గారి 3 సంవత్సరాలుగా మొగల్తూరు గ్రామానికి చెందిన పడమల మురళి నివాసం ఉంటున్నాడు. ఆదివారం మధ్యాహ్న సమయంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో సమాచారం అందుకున్న ఫూర్ సిబ్బంది హుటాహుటన సంఘటనా స్థలానికి చేరుకుని మండలను అదుపుచేసారు. ఈ ప్రమాదంలో సుమారు 15 కాసుల బంగారం అగ్నికీలల్లో కలిసిపోయిందని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు. 2 ఎసిలు, 1 ఫ్రిజ్, బీరువా, వాషింగ్‌మిషన్ తదితర ఎలక్ట్రికల్ గృహోపకరణాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. బీరువాలో ఉన్న 1.50 లక్షల నగదు మంటల్లో కాలిపోయింది. సుమారు అస్థి నష్టం 16 లక్షల రూపాయలు ఆస్థి నష్టం ఉంటుందని ఫైర్ ఆఫీసర్ అందేరామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆంగ్ల సంవత్సర ఏర్పాట్లు

కాట్రేనికోన, మనంన్యూస్ : 2018 ఆంగ్ల సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికేందుకు ప్రజలంతా అనేక రకాల ఏర్పాట్లలో తలమునకలై ఉన్నారు. ఏ షాపు వద్ద చూసినా అధికంగా సందడి వాతావరణం నెలకొంది. మెయిన్ సెంటర్లన్నీ ట్రాఫిక్‌తో నిండిపోయి ఉన్నాయి. దుస్తులు, కిరాణా, ఫ్యాన్సీ, చికెన్, బేకరీ, పుష్పాలు, పండ్ల షాపుల వద్ద రద్దీ వాతావరణం నెలకొంది. ఎక్కడ చూసినా అధికంగా బిర్యానీ షాపులు వివిధ రకాల ఐటమ్‌లతో వివిధ రకాల ఆఫర్లతో వినియోగదారులను ఆకట్టుకునే పనిలో నిమగ్నమయ్యారు. కేక్ కటింగ్ ద్వారా నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు బేకరీలు, విక్టరీ బజార్ల వద్ద జన సందోహం ఉత్సాహంగా కనిపించారు. యువత నూతన వస్త్రాలు ధరించుటకు పోటీ పడడంతో వస్త్ర దుకాణాలు సందడిగా మారాయి. పుష్పాలు, పండ్ల దుకాణాలు, స్వీట్ల షాపులు అధిక అమ్మకాలను సాగించాయి. దండలు, బోకేలకు అధిక డిమాండ్ ఏర్పడింది. మద్యం షాపు వద్ద విపరీతమైన రద్దీ నెలకొంది. చర్చిలు విద్యుద్దీపాలతో అందంగా ముస్తాబుచేసారు. నూతనం సంవత్సరాన్ని దేవుడి మందిరంలో గడపాలనే ఉద్ధేశ్యంతో క్రైస్తవులు చర్చిలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక ప్రార్ధనల్లో గడిపారు. గ్రామాల్లో ఏ ఇంటి వద్ద చూసిన న్యూ ఇయన్ రంగులు, ముగ్గులతో వాకిళ్ళు కళకళలాయి. కొందరైతే ప్రత్యేకించి ఆకర్షణీయమైన పెద్ద ముగ్గులను వివిధ రంగులతో అలంకరించడం జరిగింది. ఈ విధంగా నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ఏవరి ఏర్పాట్లలో వార ఉండగా ఎక్కడా ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్‌ఐ దుర్గాశేఖర్‌రెడ్డి తమ సిబ్బంది సహాయంతో గస్తీ నిర్వహిస్తూ నిబంధనలు ఉల్లంఘించిన వారిని హెచ్చరిస్తూ శాంతి భద్రతలను పర్యవేక్షించారు.

పరిష్కరం కానీ 4 విడత జన్మభూమి హామీ

తాళ్ళపూడి మనం న్యూస్ : నాయకుల హామీలు ఎలా ఉన్నా సాక్షాత్తూ జిల్లా కలెక్టర్ కాటంనేని భాస్కర్ 4 వ విడత జన్మభూమిలో పోచవరం గ్రామ ప్రజలకు ఇచ్చిన రహదారి నిర్మాణం హామీ 5 వ విడత జన్మభూమి వచ్చినా నెరవేరలేదు.జనవరి 2 నుండి జన్మభూమి-మన ఊరు కార్యక్రమం జరగనుండగా,గత జన్మభూమి లో గజ్జరం నుండి పోచవరం రోడ్డు పై ప్రయాణించిన జిల్లా కలెక్టర్ రోడ్డు ఇబ్బందిగా ఉందని గుర్తించి నిర్మాణానికి తక్షణం ఆదేశాలు ఇచ్చారు.కానీ రోడ్ నిర్మాణం ప్రజాప్రతినిధులు ఇచ్చే హామీల వలే మిగిలిపోయింది. పోచవరం,రాగోలపల్లి, తుపాకులగూడెం గ్రామాలకు చెందిన ప్రజలు, వాహనాలు, భారీ వాహనాలు ఈ మార్గం గుండా మండల కేంద్రం తాళ్ళపూడి కి రావాలి.కలెక్టర్ ఇచ్చిన హామీ మేరకు రోడ్ నిర్మాణం కొరకు ప్రజలు ఎదురుచూస్తున్నారు.ఇంతే కాకుండా గత జన్మభూమి లో ఇచ్చిన అర్జీలలో సొంతఇంటి కొరకు,పింఛన్ మరియు రేషన్ కార్డ్ లకు సంభందించి ఇంకా పెండింగులో ఉన్నవి.ఈ 5 వ విడత జన్మభూమి లో నైనా తమ సమస్యలు పరిష్కరమౌతాయని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం



తాళ్ళపూడి, మనం న్యూస్: తాళ్ళపూడి మండలం బల్లిపాడు గోదావరి లంకలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని తాళ్ళపూడి పోలీసులు గుర్తించారు. ఆదివారం ఉదయం దీని సమాచారం అందుకున్న పోలీసులు ఆ ప్రదేశానికి వెళ్ళారు. వ్యక్తి హైదారాబాద్ వాసి అన్న సమాచారం తెలుస్తోంది. పూర్తి వివరాలు తెలియవలసివుంది.

కాలుష్యాన్ని నివారించండి

నగర కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్. పెదబాబు





మనం ఏలూరు సిటీ : ప్రతీమనిషీ మోటారుసైకిల్‌ను విడనాడి సైకిల్ తొక్కడం ద్వారా కాలుష్యాన్ని నివారించ గలుగుతారని ఏలూరు కార్పోరేషన్ కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్. పెదబాబు చెప్పారు. ఏలూరు విజన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కోసం 100 మంది సభ్యులతో ఏలూరు నగరంలో సైకిల్ ర్యాలీ కార్యక్రమాన్ని నరసారావుపేట రోడ్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసరు సుబ్బారావు ప్రారంబించారు. ఏలూరు నగరంలో రోజురోజుకూ వాహనాల సంఖ్య పెరుగుతోందని దీనివలన కాలుష్యం వలన ప్రజలు అనేక వ్యాధుల బారిన పడుతున్నారని ఇటువంటి స్థితిలో ప్రతీఒక్కరూ మోటారు సైకిళ్ల విడనాడి సైకిల్‌పై నగరంలో వెళ్లాలని దానివలన కార్బన్ డయాక్సైడ్ గాలిలో తగ్గి వాతావరణ సమతుల్యత సాధ్యపడుతుందని సుబ్బారావు చెప్పారు. గతంలో వందల్లో ఉండే వాహనాలు నేడు వేలసంఖ్యకు చేరాయని, కార్లు కూడ గణనీయంగా పెరుతున్నాయని ఇటువంటి స్థితిలో ఏలూరు నగరంలో కాలుష్యం పెరుగుతోందని సుబ్బారావు చెప్పారు. ప్రతీ మనిషీ సైకిల్ తొక్కడంలో ప్రాధాన్యత చూపాలని దీనివలన పెట్రోలు ఖర్చుకూడా తగ్గుతుందని కాలుష్యరహిత నగరంగా ఏలూరును తీర్చిదిద్దినప్పుడే నగరంలో పర్యావరణ పరిరక్షణ సాధ్యపడుతుందని కోఆప్షన్ సభ్యులు ఎస్యంఆర్. పెదబాబు చెప్పారు. ఆరోగ్యంకోసం అంతా సైకిల్ తొక్కాలని కాలుష్య బారిన పడకుండా సమాజాన్ని రక్షించాల్సిన అవసంర అందరిపై ఉన్నదని పెదబాబు చెప్పారు. ఏలూరు నగరంలో వందమంది నిత్యం సైకిల్ ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలను చైతన్యపరచడం జరుగుతుందని భవిష్యత్తులో సైకిల్ తొక్కేవారి సంఖ్య నూరుశాతం పెరిగేలా అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో లయన్స్‌క్లబ్ నాయకులు నాగభూషణం, సత్యం, పూడి భాస్కరరామం, డా. రామకృష్ణ, నాగేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు. స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ నగరం లోని 120 వీదుల్లో భారీ ప్రదర్శన నిర్వహించి సైకిల్ తొక్కడం వలన ఆరోగ్యాన్ని ఎలా పెంపొందించుకోవాలో ప్రచారం నిర్వహించారు.

పూర్వపు విద్యార్థుల సహకారంతో త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు





తాళ్ళపూడి, మనం న్యూస్: పూర్వపు విద్యార్థుల సహకారంతో తాళ్ళపూడి పరస పద్మరాజురావు జిల్లా పరిషత్ హైస్కూల్‌కు 2 లక్షల యాభై వేల రూపాయలతో త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు అయింది. 1987-90లో 8 నుండి 10 వరకు విద్యనభ్యసించిన పూర్వపు విద్యార్థుల అపూర్వ సమావేశం తాళ్ళపూడి హైస్కూల్‌లో ఏర్పాటు చేసారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో కొత్తగా ఏర్పాటు చేసిన బోరును టిడిపి నాయకులు నామన పరమేశ్వరరావు ప్రారంభించారు. శుద్ధిచేసిన నీటిని యికపై హైస్కూల్ విద్యార్థులకు లభించనుందని పూర్వపు విద్యార్థులు సంఘం తెలిపింది. అప్పటి ఉపాధ్యాయులను ఈ సందర్భంగా సత్కరించి, ఆశీస్సులు పొందారు. పూర్వపు విద్యార్థులు వారి వారి కుటుంబ సమేతంగా హాజరు కావటంతో పలకరింపులతో పులకరించిపోయారు. బాలబాలికలు డాన్సులు పాటలతో అలరించారు. ముఖ్యఅతిధిగా విచ్చేసిన హైస్కూలు ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు రమణమూర్తి ఉపాధ్యాయుని గురించి ఉపాధ్యాయుడు బ్రహ్మ ఒకటే ఉంటూ ఇచ్చిన వివరణ అందర్నీ ఆకట్టుకుంది. వివిధ ప్రాంతలనుంచి కుటుంబ సమేతంగా వచ్చిన పూర్వపు విద్యార్థులు ఉపాధ్యాయులను సత్కరించటంతో పాటు, పేద స్నేహితుని కుటుంబాలకు ఆర్థిక సహాయం సైతం అందించి మానవత్వం ప్రదర్శించారు.

కోటి ఆశలతో కొత్త సం'వత్సరం'లోకి

వ్యవసాయ పరిశమ్రల హబ్‌గా జిల్లా



ఏలూరు మనం ప్రతినిధి : కోటి ఆశలతో కొత్త సంవత్సరంలో అడుగు పెడుతున్న ప్రజానీకంలో ప్రధానంగా యువత తమ భవిత గురించి చర్చించుకుంటున్నారు. వ్యవసాయంపైనే ఆధారపడ్డ పశ్చిమలో గత కొన్ని సంవత్సరాలుగా విద్యపైనా తల్లితండ్రుల గత కొన్ని సంవత్సరాలుగా విద్యపైనా తల్లితండ్రులు దృష్టి సారించారు. దీంతో జిల్లా వ్యాప్తంగా ఉన్నత విద్యానభ్యశించిన యువతీ యువకులు వ్యవసాయాన్ని కూడా పరిశ్రమ తరహాలో లాభసాటిగా మార్చుకున్నారు. దీంతో సాంప్రదాయ సాగుతో పాటు కొత్త పంటలకు శ్రీకారం చుట్టారు. వరి, కొబ్బరి, పామాయిల్, చేపలు, రొయ్యలు సిద్దంగా పండిస్తున్న వాటి స్థానే ఫ్లోరిన్ కల్చర్ (పుష్పాల సాగు, నెట్ షెడ్ పంటలు, ఆక్వాలో పీతలు, పండుగొప్ప, బొమ్మిడాయాలు, రాయల పెంపకం వైపు యువ రైతులు దృష్టి సారించారు.

కొత్త సంవత్సరంలో ఆధునిక సాగు

ఈ నేపథ్యంలో 2018 నూతన సంవత్సరంలో ప్రభుత్వ ప్రోత్సహంతో డైరీ ('పాల ఉత్పత్తులు) ఫిష్ ప్రోసెసింగ్, ఫ్రాన్ ప్రోసెసింగ్, తదితర రంగాల వైపు



అడుగు వేయనున్నారని అధికార వర్షాల సమాచారం. అంతేకాక విరివిగా పండించే కూరగాయలను డ్రైయింగ్ చేయటం ద్వారా విదేశిలకు ఎగుమతి అవకాశాలు ఉన్నాయంటూన్నారు. అలాగే చేపలు, రొయ్యల ప్రోసెింగ్ తరువాత వాటితో ఆధునాతన పద్దతుల్లో పికిల్స్ (పచ్చళ్ళు) పెట్టి దేశీయంగా, విదేశాల్లోనూ మార్కెటింగ్ చేసే అవకాశాలున్నాయంటున్నారు. అదే విధంగా ఎగ్ పౌడర్ తయారీ, మటన్, చికెన్ పికిల్స్‌ను భారీ స్థాయిలో మంత్రి సహకారంతో చేసేందుకు పలువురు యువ పారిశ్రామిక వేత్తలు సన్నాహల్లో ఉన్నారంటూన్నారు. ఏలూరు సమీపంలోని కొవ్వలికి చెందిన ఒక వ్యక్తి వట్లూరులో ఈ తరహ ప్యాక్టరీ నిర్మాణం చేస్తున్నారని పరిశ్రమల శాఖ, అధికారులు తెలిపారు.

అగ్గి, హార్టీ కల్చర్ పరిశ్రమలు

ఈ విధంగా అగ్రికల్చర్ ఉత్పత్తులతోనూ, కొబ్బరి, మామిడి, జీడి మామిడి, రేగు, బొబ్బాస, జామ వంటి పళ్ళతో జామ్‌లు, ఇతరాత్ర తినుబండరాల తయారినీ పరిశ్రమగా ఫుడ్ ఇండస్ట్రీ అభివృద్దికి అవకాశాలను చురుగ్గా పరిశీలిస్తున్నారు. ధాన్యం రకాలు వడ్లు, జొన్నలుతో పేలాలు, అటుకులు, రాగులు, కొర్రలు వంటి ఆపరాలతో బలవర్ధక పౌడర్లు, వెరుసెనగ, కొబ్బరి వంటి పంటలతో సరికొత్త పుష్టికరమైన సాంప్రదాయ సిద్దమైన అహరోత్పత్తులను తయారు చేయడానికి ప్రణాళికలు సిద్దం చేస్తున్నారు. కొబ్బరి నీరు, జామ, పుచ్చ, బొప్పాయి, సపోట, బనానా జ్యూస్‌లను నారెంజ, మామిడి, తరహాలో అందించే అవకాశాలున్నాయని భావిస్తున్నారు. ఈ దిశగా యువ పారిశ్రామిక వేత్తలు, విద్యావంతులు ఆలోచనలు సాగిస్తే జిల్లాలో నిరుద్యోగ సమస్య ఉండదని అవసరమైన ప్రోత్సహం అందిస్తామని అధికారులు భరోసా ఇస్తున్నారు.

తణుకులో సోషల్ మీడియా వర్క్‌షాప్

నరసాపురం, మనం న్యూస్ : పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా వర్క్ షాప్ ను తణుకులో నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సేవలను పనితీరును ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గాలలో ప్రభుత్వ పథకాల అమలు తీరు, లబ్ధి పొందుతున్న ప్రజల మనోభావాలు ప్రతిబింబించేలా లఘు చిత్రాల ప్రదర్శన పోటీ నిర్వహించారు. ఈ పోటీలో నరసాపురం నియోజకవర్గం జిల్లాలో ప్రధమ స్థానంలో విజేతగా నిలిచింది. వారికి మొదటి బహుమతి, ప్రశంసా పత్రాలను ముఖ్య అతిధిగా విచ్చేసిన మాగంటి రూప అందచేసారు. నరసాపురం నియోజకవర్గం నుండి వెళ్ళిన తెలుగు యువత సభ్యులు తీసిన లఘు చిత్రం రాష్ట్ర కార్యాలయం నుండి వచ్చిన పలువురు అతిధులను ఆకర్షించింది. హాజరైన ప్రతినిధులు, రాష్ట్ర పార్టీ కార్యాలయ సాంకేతిక సిబ్బంది వారిని ప్రశంసించారు మొదటి స్థానంలో విజేతగా నిలిచిన నరసాపురం



నియోజకవర్గ తెలుగు యువత సభ్యులందరినీ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు, నరసాపురం ప్రభుత్వ ఆసుపత్రి ఛైర్మన్ బండారు పటేల్ రాజ నాయుడు అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీకి అంకిత భావంతో పనిచేసి ప్రభుత్వము ప్రవేశ పెట్టిన పధకాలను ప్రజలకు చేరువ చేసేందుకు కృషి చెయ్యాలని అన్నారు. నరసాపురం నుండి సోషల్



మీడియా టీం సభ్యులు కె.బాలకృష్ణ, మోహన్ లాల్, మోసుగంటి శేఖర్, నాగిడి రాంబాబు, పట్టా రాజేష్, జొన్నల సతీష్, నాత్ర నరేష్, దొంగ మురళి, నల్లి రాజేష్, తిరుమాని సుబ్రహ్మణ్యం, రాష్ట్ర బృంద సభ్యులు వీరశివ నాగేంద్ర,బూరుగుపల్లి సత్యదేవ, చంద్ర శేఖర్, హర్ష, శిక్షణ శిబిరం డైరెక్టర్ వెంకట రాజు,భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామికి ఘనంగా అష్టోత్తర కలశస్నపన

పెనుగొండ రూరల్ (సిద్ధాంతం) మనం న్యూస్ : డిసెం బరు 31పెను గొండ మండలం, ఇలపర్రు శ్రీ రుక్మిణీ సమేత శ్రీ వేణుగోపాలస్వామికి ధను



ర్మాస రోహిణీ నక్షత్రం సందర్భముగా 108 కలశములతో అష్టోత్తర కలశ స్నపన మరియు లక్ష తులసి పూజ ఎంతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి శ్రీ స్వామివారికి శ్రీ మాన్ వాడలపల్లి శ్రీనివాసాచార్యులు, శ్రీమాన్ కోదండరామాచార్యులు, శ్రీమాన్ నాగవెంకటసత్యనారాయణాచార్యుల బ్రహ్మత్వంలో విష్వక్సేనపూజ, పుణ్యాహవాచనమ్, పంచామృత మండపారాధన, అష్టోత్తర కలశస్నపనం, తామర పుష్పములతో హోమం ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సి ఛైర్మన్ కేతా సత్తిబాబు దంపతులు, పాతపాటి సుబ్బరాజు దంపతులు, సొసైటీ ప్రెసిడెంట్ పాతపాటి రామరాజు, ఆలయ కమిటీ ఛైర్మన్ ముదునూరి సత్యనారాయణరాజు, పాతపాటి బాస్కరరాజు, మానేపల్లి కాంతారావు, ఆలయ ఈఓ చిట్టూడి నాగమునేశ్వరావు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వరుపుల ఆధ్వర్యంలో తెలుగుదేశంలో పలువురు చేరిక

ఏలేశ్వరం,మనం న్యూస్: ప్రత్తిపాడు శాసన సభ్యులు వరుపుల సుబ్బారావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. మండలంలోని టీడీపీ మండల కన్వీనర్ గొల్లపల్లి బుజ్జి స్వగ్రామం పెద్దనాపల్లి నుండి ఎమ్మెల్యే స్వగ్రామం లింగంపర్తి గ్రామంలో ఇంటివద్ద పలువురు తెలుగుదేశం పార్టీ లి చేరారు. ఈసందరేంగా ఎమ్మెల్యే వరుపుల మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం చేసే అభివ ద్ధి చూసి ప్రజలు చంద్రబాబు ప్రభుత్వానికి పట్టం కడుతున్నారని, రాష్ట్రంలో జరిగే అభివ ద్ధి, టీడీపీ ప్రభుత్వం చేపట్టే పథకాలను చూసి ప్రజలు తెలుగుదేశం పార్టీ లో ఈరోజు పలువురు చేరారు



అని అన్నారు. అలాగే నియోజకవర్గంలో రోడ్డులు,డ్రైనేజీలు, బిసి,ఎస్టీ,ఎస్సీ, కాపు అన్ని కులలవారికి రుణాలు కూడా మంజూరు చేశామన్నారు. పెద్దనాపల్లి నుండి టీడీపీ లో చేరిన గొల్లపల్లి సురేష్, అప్పారావు,భామన నాని,కీర్తి రాజేష్,కర్రీ బాబీ,గొల్లపల్లి రాము,సత్తిబాబు, వీరబాబు,అప్పారావు ,దొరబాబు,దొంగబాబు తదితరులకు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమలో జెడ్పీటీసీ సభ్యులు జ్యోతుల పెదబాబు, సందువోలు నాగరాజు,ఉడతల రమణారావు, వీరబాబు, మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ అధ్యక్షునికి ఘన సత్కారం

తుని మనం న్యూస్: పట్టణంలోని ప్రముఖ విద్యాసంస్థ వివేకనంద యాజమాన్యం ఆదివారం ది తుని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు



దేవరపు కష్టార్జునరావును ఘనంగా సత్కరించింది.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు ప్రెస్ క్లబ్ సభ్యులు హాజరయ్యారు. తమ అనుభవాలు, అభిప్రాయాలను విద్యార్థులతో పంచుకున్నారు. సంస్థ కరస్పాండెంట్ గరగ సుబ్బారావు ను ప్రెస్ క్లబ్ సభ్యులు అభినందనలతో ముంచెత్తారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శివ



ఆకివీడు, మనం న్యూస్ : కొత్తసంవత్సరంలో ఉండి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకటశివరామరాజు అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేసారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వుండాలని ఆకాంక్షించారు. 2018లో నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా నియోజకవర్గాన్ని స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎఎంసి చైర్మన్ మోటుపల్లి ప్రసాద్, సర్పంచ్ గోంట్లా గణపతి ఉన్నారు. భారతీయ జనతా పార్టీ నాయకులు నేరెళ్ళ పెదబాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

శక్తి కేంద్ర ప్రతినిధుల ఏర్పాటు

తాళ్ళపూడి మనం న్యూస్ : బి.జె.పి. రాష్ట్ర పార్టీ తీసుకున్న నిర్ణయం మేరకు బూత్ స్థాయి పటిష్టత కోసం పార్టీ ఆదేశాలను అనుసరించి జిల్లా లోని అన్ని నియోజక వర్గాలలో బూత్ కమిటీలను వేయడం జరిగిందని జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాస్ తెలిపారు. దీనిలో భాగంగా తాళ్ళపూడి మండలం లో అన్ని గ్రామాలలోని ప్రతీ 4 నుండి 5 బూత్ లకు ఒక శక్తి కేంద్ర ప్రతినిధిని నియమించడం జరిగిందని ప్రక్కిలంకలో జరిగిన సమావేశంలో తెలియచేసారు. ఈ శక్తి కేంద్ర ప్రతినిధి తన పరిధిలోని పోలింగ్ బూత్ లలో క్షేత్ర స్థాయి లో పార్టీ ప్రతిష్టతకు క షిచేయడం జరుగుతుందని, ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో ప్రభుత్వం అందిస్తున్న పథకాల అమలు మరియు పనితీరును పరిశీలించి ఎప్పటికప్పుడు నివేదికలు రూపొందించి రాష్ట్రపార్టీ నాయకత్వానికిఅందించడజరుగుతుందని తెలిపారుఈ



సమావేశంలో జిల్లా అధ్యక్షులుతో పాటు మండల పార్టీ అధ్యక్షులు యిమ్మని అనసూయ ,మండల ఉపాధ్యక్షులు ఎలుగుబంటి బాలక ష్ణ, ముళ్ళ మల్లి బాబు, పార్టీ ప్రధాన కార్యదర్శి అడ్డాల శ్రీ రాం మోహన్ మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘంటా వద్దు.. టీడీపీ ముద్దు

కామవరపుకోట, మనంన్యూస్: ఘంటా వద్దు..టిడిపి ముద్దు అంటూ కామవరపుకోట మండలం టిడిపి టౌన్ ప్రెసిడెంట్ రాంబాబు ఘటా పై విమర్శలు గుప్పించారు. ఘంటా మురళీ టిడిపి లోకి వస్తారని వార్తలు వస్తున్నాయని, అవి వాస్తవాలు కాదని అన్నారు. ఆయన చెప్పేది ఒకటి, చేసేది వేరొకటని అన్నారు. ఆయన 2014లోనే పార్టీలోకి వస్తానంటే మీరు వచ్చిన మాకు ఉపయోగం లేదంటూ మండల పార్టీ నాయకులు వ్యతిరేకించారని, ఆయన లేకపోయిన ఎమ్మెల్యే ఎంపిటిసి సీట్లు గెలుచుకున్నామని అన్నారు.ఆయన సత్తా ఏమిటో పంచాయితీ ఎన్నికల్లో తేలిపోయిందని, ఘంటా కుటుంబం మొత్తం అవినీతి బకాసురులని రాంబాబు ఆరోపించారు.ఘంటా ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కక్కుర్తి ఎమ్మెల్యే అంటూ కొన్ని పేపర్లలో వార్తలు కూడ వచ్చాయని ఆయన అన్నారు. గతంలో వారు ప్రభుత్వ ఖాజాన మొత్తం ఖాళీ చేసినట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయని ఆరోపించారు. అటువంటి ఘంటా మురళీ టిడిపిలో చేరితే కామవరపుకోట మండలంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పార్టీ నుబయటకి వెళ్ళిపోతారని పేర్కొన్నారు.

కోటసత్తెమ్మ అమ్మవారి ఆదాయం

నిడదవోలు, మనం న్యూస్ : నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీకోట సత్తెమ్మ అమ్మవారి దేవస్థానం నందు 9 అంతస్థుల రాజగోపురం నిర్మాణమునకు హైదరాబాద్ వాస్తవ్యులు జె కృష్ణ శర్మ ₹ 10516/- విరాళమును ధర్మకర్తల మండలి సభ్యులు దొమ్మేటి విశ్వేశ్వర రావు, ఆలయ ప్రధాన అర్చకులు ఎస్‌విఐఎ శర్మకు అందచేసారు. ఈ రోజు ఆదాయం దర్శనం వలన ₹ 4500/-, టికెట్లు, ఫోటోల వలన ₹10500/-, ప్రసాదం అమ్మకం వలన ₹ 11000/-,



నిత్యఅన్నదాన ట్రస్ట్‌కు విరాళముల వలన ₹ 1000/-, రాజగోపురం నిమిత్తం ₹ 10516/- మొత్తం ₹37,516/- వచ్చినవి అని ఒక ప్రకటనలో తెలిపారు.

చంద్రన్నబీమా అందజేత



కామవరపుకోట, మనంన్యూస్: టి.నర్సాపురం మండలం, బొర్రంపాలెం గ్రామంలో కంబంపాటి తిరుపతయ్య (గంటాలు) అనే మహిళ నిన్న ఉదయం మరణించింది.చంద్రన్న భీమా పథకం క్రింద మట్టి ఖర్చుల నిమిత్తం రూ.5 నగదును ఆ కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు.ఈ సందర్భంగా బొర్రంపాలెం టిడిపి నాయకులు గండబోయిన శ్రీను మాట్లాడుతూ చంద్రన్న భీమా పథకంలో ప్రతి ఒక్కరూ చేరాలంటూ తెలిపారు.ఈ కార్యక్రమంలో కుంబాల సత్యన్నారాయణ, రామాలయం చైర్మన్, మరి కొంత మంది పాల్గొన్నారు.

10 కోట్ల వ్యయంతో ఆర్థికశాఖ కార్యాలయ నిర్మాణం

జిల్లా కేంద్రాలలో ఆర్థికశాఖ భవన సముదాయలు

66 సబ్ ట్రెజరీ కార్యాలయాలు నిర్మాణం

త్వరలో 40వేల పోస్టుల భర్తీ

రాష్ట్రంలో 28 ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి స్థాయిలో నిర్మాణానికి చర్యలు

పి.ఆర్.సి.బకాయిలు,డిఏ బకాయిలు చెల్లింపునకు చర్యలు

ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు

కాకినాడ, మనం బ్యూరో : ఆదివారం కాకినాడ కోర్టు కాపౌండు సమీపంలో 10 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఆర్థికశాఖ కార్యాలయముల భవన సముదాయం నిర్మాణానికి ఆర్థికశాఖ మంత్రి యనమల రామక ష్ణుడు శంఖుస్థాపన చేసారు. కాకినాడలో నిర్మిస్తున్న ఈ భవనసముదాయాలలో జిల్లా ట్రజరీ, అడిట్, ఎపిజిఎల్ఐ, అసిస్టెంటు పి.ఏ.ఒ. కార్యాలయాలు ఒకేచోట వుండేలా నిర్మాణం చేపడుతున్నామని ,ఈ భవన నిర్మాణం 1 సంవత్సర కాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప శాసనమండలి ఉపాధ్యక్షులు శాసనమండలి సభ్యులు చిక్కాలరామచంద్రరావు, కాకినాడ సిటి శాసనసభ్యులు వనమాడి వేంకటేశ్వరరావు, కాకినాడ నగర మేయర్ సుంకర పావని తిరుమల కుమార్ ,కాకినాడ రూరల్ శాసనసభ్యురాలు పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యం.రవిచంద్ర, జిల్లా కలెక్టరు కార్తికేయమిశ్రా,ఖజానా, లెక్కలశాఖ సంచాలకులు ఎన్.మోహనరావు పాల్గొన్నారు. ఈ సందరేంగా అ%ా%దువలన ప్రభుత్వపరంగా ఆర్థిక కార్యాలయాలు దశల వారీగా నిర్మాణాలు చేపడుతున్నట్లు చెప్పారు.ఈ భవనాలు ఆధునిక టెక్నాలజీతో చేపడుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ఆర్థికశాఖ కార్యాలయాలలో సుమారు 40 వేల పోస్టులు ఖాళీలు వున్నాయని వాటిని భర్తీ చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. రాష్ట్ర విభజన వలన ఆర్థికంగా వున్నప్పటికి రాష్ట్రంలో అభివ ద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని , పెండింగ్ లో వున్న బకాయిల బిల్లులు 10 వేల కోట్లకు పైగా చెల్లించడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగులు,పించనుదారులకు జీతభత్యాలు ప్రతినెలా చెల్లిస్తున్నామని అన్నారు. అమరావతిలో నిర్మించిన కార్యాలయ భవనాలు సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మాణం చేపట్టినట్లు అలాగే సచివాలయం తదితర భవనాలు నిర్మాణానికి ఆక త్తిని సిద్ధం చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్రంలో ఆదాయవనరులు తగ్గాయని అందువలన అనుకున్నంత రెవిన్యూ రావడం లేదని, రియల్ ఎస్టేట్ రంగం తగ్గుముఖం పట్టడం వలన భూముల రిజిస్ట్రేషన్లు లేకపోవడం వలన ప్రభుత్వ ఆదాయం తగ్గిందన్నారు. రాష్ట్రంలో ప్రణాళిక బడ్జెట్ 15శాతం వరకు తగ్గిందని,బడ్జెట్ కేటాయింపులకన్నా 11వేల కోట్ల కేపిటల్ ఎక్స్పెండేచర్ ఖర్చు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వఅభివ ద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు అత్యధికంగా ఖర్చు చేస్తుందని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో సిమెంటు రోడ్ల నిర్మాణం,త్రాగునీరు ఇతర 35''ఎ)%ఈ సదుపాయాలు కల్పించడం,విద్య, ఆరోగ్యం,పారిశ్రామికరంగాలకు అత్యంతప్రాధాన్యతనివ్వడం ద్వారా అభివ ద్ధి చేపట్టామన్నారు. రాష్ట్రంలో జాతీయ ఉపాధి హామీ పధకం(ఎన్ఆర్ ఇజియస్) ద్వారా 9వేల కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ప్రజలకు రుణాలు,ఎసెట్స్ క్రియేషన్ చేస్తున్నప్పటికి ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయని అన్నారు. ప్రజాసంక్షేమానికి రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు వున్నప్పటికి అభివ ద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూనే ఉనామని అన్నారు. ఏప్రిల్ 1వ తేది నుండి రాష్ట్రంలో సి.ఎఫ్.యం.యస్.విధానం అమలుః ప్రభుత్వం ద్వారా చెల్లించే ఆర్థికలావాదేవీలన్నింటిని ఏప్రిల్ 1వ తేది నుండి రాష్ట్రంలో పిఎఫ్యంయస్ విధానాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయడం ద్వారా ఉద్యోగుల జీతభత్యాలు , అభివ ద్ధి, సంక్షేమ కార్యక్రమాల పనులకు సంబంధించిన కాంట్రాక్టర్ల బిల్లులు అన్నింటిని ట్రజరీల ద్వారా కాకుండా నేరుగా ఆయా వ్యక్తులకు చెల్లించేలా విధానాన్ని చేపడుతున్నామని అన్నారు. ప్రభుత్వ పనులకు చెల్లించే ఏ చెల్లింపు ఆయా చెల్లింపుదా రులకే నేరుగా వారి ఖాతాలకు వెళ్లడం వలన మధ్య దళారీల ప్రమే యం వుండదన్నారు. రాష్ట్రంలో 28 ఇరిగేషన్ ప్రాజేక్టులు పూర్తి స్థాయిలో నిర్మాణానికి చర్యలు :





రాష్ట్రంలో నిర్మాణంలో వున్న 28 ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మాణాలు పూర్తి స్థాయిలో నిర్మించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచం ద్ర బాబునా యుడు అత్యంత ప్రాధన్యతను ఇస్తున్నారని ఇందులో భాగంగా పోలవరం ప్రోజెక్ట నిర్మాణానికి అదనంగా 1250 కోట్లు,పురుషోత్తపట్నం ఎత్తిపోతల పధకానికి 1650 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. పోలవరం ప్రోజెక్టు పూర్తి స్థాయిలో నిర్మాణం చేపట్టడం వలన ఇచ్ఛాపురం నుండి రాయలసీమ వరకు వ్యవసాయ పంటలు ప%ా%డటం వలన గ్రామాలు సస్యశ్యామలంగా వుంటాయని ఇప్పటికే వ్యవసాయ,ఉద్యానవన రంగాలలో 24 శాతం వ ద్ధి పెరిగిందన్నారు. ప్రభుత్వఉద్యోగులకు పి.ఆర్.సి.బకాయిలు,డిఏ బకాయిలు

చెల్లింపునకు చర్యలు :


రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పిఆర్ సి బకాయిలు చెల్లించవలసి వుందని ,అలాగే రెండు విడతలు డి.ఏ బకాయిలు చెల్లించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్థిక మంత్రి యనమల రామక ష?డు తెలిపారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులతో ఉన్నప్పటికి ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనుదారులకు నిరంతరాయంగా జీతాలు,పింఛన్లు చెల్లిస్తున్నామని అన్నారు. రాష్ట్ర ఎన్.జి.ఓ. నాయకులు తనను కలిసారని,పి.ఆర్.సి.డి.ఏ బకాయిలు చెల్లించాలని కోరినట్లు తెలిపారు. ఈ మేరకు త్వరలో సమావేశం నిర్వహిస్తామని ఆర్థికశాఖ అధికారులతో చర్చించి బకాయిలు చెల్లించడానికి చర్యలు తీసుకుంటా మన్నారు. రానున్న సంక్రాంతి పండుగ సందర్భంగా ఒక విడత డి.ఏ.చెల్లించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఆర్టికలోటు వలన పిఆర్.సి. బకాయిలు చెల్లింపులు ఆర్థికపరిస్థితిని బట్టి చెల్లించడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టరు-2 జె.రాధాక ష్ణ మూర్తి, జిల్లా ట్రజరీ ఉపసంచాలకులు పి.వెంకటబోగారావు,(కాకినాడ), సుధాకర్ (విశాఖపట్నం) ,ఎ.పి.ఇ.డబ్యూ.ఐ.డి.సి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు టి.ప్రతాప్ రెడ్డి,కాకినాడ ఆర్.డి.ఓ. ఎల్.రఘుబాబు,ఎ.టి.ఓలు, ఎస్.టి.ఓలు ట్రజరీ ఉద్యోగులు,ఎన్.జి.ఓ.నాయకులబి.అశీర్వాదం,ఇతరఅధికారులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ వలయంలో జంగారెడ్డిగూడెం

రోడ్లు ఆక్రమించి వ్యాపారాలు

నడి రోడ్డు పై పార్సిల్ లారీల పార్కింగ్

ప్రధాన కూడలిలో కనిపించని ట్రాఫిక్ పోలీసులు







జంగారెడ్డిగూడెం (మనం ప్రతినిధి) : ఏజెన్సీ మెట్ట ప్రాంతంలో ప్రధాన వ్యాపార కేంద్రంగా పేరు గాంచిన జంగారెడ్డిగూడెం పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీవ్రరూపం దాల్చింది.పోలవరం నిర్వాసిత గ్రామాలకు కూడా ఏకైక వ్యాపార కేంద్రం కావడంతో ట్రాఫిక్ సమస్య మరింత జఠిలంగా మారింది. రోడ్డు విస్తరణలో పాలకుల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం ప్రజలకు శాపంగా మారాయి. మరికొన్ని మార్గాలు ఆక్ర మణలకు గుర వుతోం డటంలో ట్రాఫిక్‌తో వాహనచో దకులు, పాదచారు లకు చక్కలు కనప డు తు న్నా ం ఐ. దశాబ్ద కాలంగా రోడ్డు ప్రక్కన ఆక్రమణల సమస్యను పట్టించుకోనే నాధుడే లేరు. జంగారెడ్డి గూడెం పట్టణంలో ప్రత్యేకించి ఓ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, సిబ్బంది ఉన్నప్పటికీ బోసుబొమ్మ కూడలి ,గంగానమ్మ గుడి దగ్గర మాత్రమే ఒకరో ఇద్దరో తప్ప మిగిలిన ప్రాంతాలలో ట్రాఫిక్ పోలీసులు కంటికి కనిపించడం లేదు. బాధ్యత మాది కాదన్నట్లు పోలీసులు, పట్టణ మున్సిపల్ పాలకులు తప్పించుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. రోడ్లు, డ్రైన్లు, నిర్మాణం మంచినీటి సరఫరా తదితర విషయాల్లో కొంత అభివృద్ధి సాధించినప్పటికీ ట్రాఫిక్ సమస్య మాత్రం అలాగే ఉంది. అధికారులు మారుతున్నారే కాని సమస్య తీరడం లేదు. పట్టణంలోని అన్ని ప్రధాన మార్గాలలో వాహనాలతో కిక్కిరిసిపోయి తీవ్రమైన రద్దీ ఏర్పడుతోంది. రోడ్డు మీదకు వెళ్ళిన ప్రజలు ట్రాఫిక్‌లో చిక్కుకుపోయి సతమత మవ ుతున్నారు. పట్టణంలోని గంగానమ్మ సెంటర్, బుట్టాయిగూడెం రోడ్డు,ఏలూరు రోడ్డు,అశ్వారావుపేట రోడ్డు ఇలా పట్టణంలో విస్తరించిన ప్రధాన రహదారుల్లో పరిస్థితి వర్ణణాతీతంగా ఉంది.

రోడ్లపైనే లారీలతో ఎగుమతి, దిగుమతులు

ప్రధాన హోటల్స్ ,షోరూమ్స్ దగ్గర రోడ్డుపైనే మోటారు సైకిళ్ళను పార్క్ చేస్తున్నారు. పట్టణంలో ఇతర ముఖ్య ప్రాంతాలైన రాజేశ్వరి థియేటర్,బస్టాండ్, పాత బస్టాండ్, జెపి సెంటర్, భగత్ సింగ్ సెంటర్, చింతల బజారులలో కూడ అదే పరిస్థితి. యాభై వేలు దాటిన పట్టణ జనాభాకు తోడు చుట్టుపక్కల గ్రామాల నుంచి వివిధపనుల నిమిత్తం ప్రతి నిత్యం పట్టణానికి వచ్చే జనం వేల మంది ఉంటారు.ఈ సంఖ్య తగిన నిష్పత్తిలో రోడ్ల విస్తరణ జరగపోవడంతో ట్రాఫిక్ సమస్య తీవ్ర రూపం దాల్చింది. గత పదేళ్ళలో పట్టణంలో వా హ నా ల సంఖ్య ఎన్నోరెట్లు పెరిగింది. అంద ు కు అవసరమైన రోడ్ల నిర్మాణం చేపట్టకుండా పాలకులు నిర్లక్ష్యం వహించారు. ఫలితంగా ట్రాఫిక్ నరకంగా మారింది. పాలకుల నిర్లక్ష్యానికి తోడు వ్యాపారులు, అధికారుల బాధ్యతారాహిత్యం కూడా సమస్యను జఠిలం చేస్తున్నాయి. వ్యాపారులు ప్రధాన వీధుల్లో రోడ్లపైనే లారీలతో ఎగుమతి, దిగుమతులు నిర్వహించడం వల్ల ట్రాఫిక్‌కు అవరోధం ఏర్పడుతుంది. మున్సిపాలిటీ అశ్రద్ధ కారణంగా పట్టణంలో ప్రధాన వీధుల్లో సూచిక బోర్డులు కూడ అమలు చేయలేదు. దాంతో వాహనాల పార్కింగ్ సక్రమంగా జరగడం లేదు. దుకాణాల యజమానులు రోడ్లను ఆక్రమించి వ్యాపారులు నిర్వహిస్తున్నా అడిగేవారు లేరు. రోడ్లలో సగం దుకాణా దారులు ఆక్రమించగా మిగతా రోడ్డుపై ఇరువైపులా చిల్లర వ్యాపారులు, తోపుడు బండ్ల వ్యాపారులు ఆక్ర మించారు. ఇరుకైన రోడ్లపైనే పాదచారులు, వాహనాలు వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడింది. సగానికి పైగా ఆక్రమణలకు గురైన ఇరుకు రోడ్లపై ట్రాఫిక్ ముందుకు సాగడం లేదు. ఉదయం, సాయంత్రం స్కూలు బస్సులు భారీ సంఖ్యలో తిరుగుతాయి. ఇటీవల కాలంలో పట్టణంలో ఆటోల సంఖ్య విపరీతంగా పెరిగింది. రోడ్డు ప్రమాదాలు పెరిగాయి. వందకు పైగా ఆటోలు ఇష్టారా జ్యంగా మితిమీరిన వేగంతో నడుస్తున్నా పట్టించుకునే నాధుడే లేడు. ఏలూరు రోడ్డు, బుట్టాయగూడెంరోడ్డు, అశ్వారావుపేటరోడ్డు,కొత్త బస్టాండ్ వద్ద రోడ్డుకు ఇరువైపులా లారీలు, ఆటోలు, టాక్సీలు ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు పార్కింగ్ చేస్తున్న పోలీసులు, అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

ట్రాఫిక్ పోలీసులు ఎక్కడ?

గంటల తరబడి ట్రాఫిక్ జామ్ కావడం పట్టణంలో నిత్య కృత్యంగా మారింది. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రతిపాదనలు చేసిన దాఖలాలు కనిపించడం లేదు. గట్టి సంకల్పంతో స్థానిక నేతలు నడుం బిగిస్తే తప్ప ట్రాఫిక్ సమస్య పరిష్కారం అయ్యే అవకాశం కనిపించడం లేదు. కనీసం రోడ్డులో ఆక్రమణలు తొలగించి అన్ని దుకాణాల ముందు నిబంధనల ప్రకారం పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలి.ప్రతి సెంటర్ లో తగిన ట్రాఫిక్ పోలీసు సిబ్బందిని నియమించాలని పట్టణ వాసులు కోరుతున్నారు. శనివారం మధ్యాహ్నం స్థానిక బుట్టాయిగూడెం రోడ్డులో రెండు పార్సిల్ లారీలు ఒకేచోట నిలిపి దిగుమతులు నిర్వహించడంతో మొత్తం రెండు వైపులా వాహనాలు నిలిచిపోయాయి. సుమారు ఓ అరగంటపాటు వాహనదారులు నానా అవస్థలు పడ్డారు.అదే సమయంలో కామవరపుకోట నుండి జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి ఓ గర్భిణీ మహిళను తీసుకు వెళ్తున్న వాహనం కూడ ట్రాఫిక్‌లో చిక్కుకుంది.కాని అక్కడ ట్రాఫిక్ ను నియంత్రించడానికి ఒక్క ట్రాఫిక్ పోలీసు కూడ అందుబాటులోకి రాలేదు. మేము చేసిందే డ్యూటీ లా వ్యవహరిస్తున్న ట్రాఫిక్ పోలీసులకు ఉన్నతాధికారులు తగిన సూచనలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు. సమయపాలన లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు లారీలు పార్కింగ్ చేసి ఎగుమతి, దిగుమతులు చేయకుండా వ్యాపారులపై ఆంక్షలు విధించాలి. లారీలు, ఆటోలు తదితర వాహనాల అక్రమ పార్కింగ్‌ను కఠినంగా నియంత్రించాలి. రోడ్డు మీద వ్యాపారం చేసే చిల్లర, తోపుడుబళ్ళ వ్యాపారులకు ప్రత్యామ్నాయ స్థలం చూపించాలి. అధికారులు అలా చేయ గలిగితే ట్రాఫిక్ నరకం నుంచి ప్రజలకు కొంత ఉపశమనం కలిగే అవకాశం ఉంది.

జన్మభూమిని పండుగలా జరపాలి

ఇన్‌ఛార్జ్ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

ఏలూరు మనం న్యూస్ బ్యూరో : పశ్చిమగోదావరి జిల్లా అంతా పండుగ వాతావరణంలో జనవరి 2వ తేదీ నుండి 11వ తేదీవరకూ జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు, సమన్వయంతో సమర్ధవంతంగా నిర్వహించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖామంత్రి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కోరారు. ఆదివారం జిల్లాలోని ఎంపీలు, ఎంఎల్‌సీ, ఎంఎల్‌ఏలు, మండల , మున్సిపల్ స్పెషల్ అధికారులు, తహశీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులతో రాష్ట్ర మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికేతర సమస్యలను ముందుగానే పరిష్కరించుకుని ఆర్థికపరమైన సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎంఎల్‌ఏలు వివిధ అంశాలపై తెలిపిన విషయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళడంతో పాటు సంబంధిత శాఖాధికారులతోకూడా సమీక్షించి పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామన్నారు. ఈ సంరద్భంగా జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు రాష్ట్ర మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రతీఏటా నిర్వహించుకుంటున్న జన్మభూమి మాఊరు 5వ విడత కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అందరూ సహకరించాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రి కెఎస్. జవహర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్నీ నియోజకవర్గాలకు 100 నుండి 200 వరకూ అర్హులైన లబ్దిదారులకు పెన్షన్లు పంపిణీ చేసేందుకు పెన్షన్లు మంజూరుచేయాలని కోరారు. రాష్ట్ర ఉపాధి కల్పన, కార్మిక సంక్షేమశాఖా మంత్రి పితాని స్యనారయణ మాట్లాడుతూ జిల్లాఓ అర్హులైన లబ్దిదారులకు పెన్షన్లు, రేషన్ కార్డులు ఈ కార్యక్రమంలో పంపిణీ చేసేందుకు సంబంధితాదికారులకు ఆదేశాలివ్వాలని సూచించారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శామంత్రి పైడికొండల మాణిక్యాలరావు మాట్లాడుతూ జిల్లాలోని పేదలందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేసేందుకు భూమి కొనుగోలు విషయంపై ముఖ్యమంత్రి వారితో సంప్రదించి చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా జిల్లాలో అన్నీ నియోజకవర్గాల్లోనూ నిర్వహించే జన్మబూమి మా ఊరు కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పర్యటించవలసిందిగా ఆయన కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు డా. కాటంనేని భాస్కర్ మాట్లాడుతూ రబీ సాగునీటి ఎద్దడి విషయంలో సీలేరు నుండి 1000 క్యూసెక్కుల నీరు విడుదల చేసేందుకు, దొంగరావిపాలెం వద్ద లిఫ్ట్ మంజూరు విషయంలో జలవనరుల శాఖ మంత్రివర్యులతో, ఇంజినీరింగ్ ఇన్ చీఫ్ వారితో మాట్లాడి ఉన్నామని కావున జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రివ్యలు కూడా వెంటనే సదరు నీరువిడుదల విషయంలో అలాగే రేషన్ కార్డుల విషయంలో శాసనసభ్యులు తెలిపిన విషయంమై పౌరసరఫరాల కమిషనరు వారిరి తగు ఆదేశాలిచ్చి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల శాఖామంత్రి ప్రత్తిపాటి పుల్లారావును కలెక్టరు కోరారు. రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, పార్లమెంటు సభ్యులు మాగంటి మురళీమోహన్‌లు మాట్లాడుతూ జిల్లా మంత్రుల, ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సిలు చెప్పిన విధంగా జిల్లాలో అర్హులైన లబ్దిదారులందరకూ పెన్షన్లు, రేషన్ కార్డులు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటే ఈవిడత జన్మభూమి మా ఊరు కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు. ప్రభుత్వవిప్ చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతీ నియోజకవర్గానికి 2వేల పెన్షన్లు ఇచ్చారని అయితే కొన్ని నియోజకవర్గాల్లో అంతకుమించి పెన్షన్లు మంజూరు చేయవలసి ఉందని ఈ విషయంపై ముఖ్యమంత్రి వారితో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. తమనియోజకవర్గంలో 5 గ్రామాల్లో ముఖ్యమంత్రి గారి పర్యటనలో పెన్షన్లపై ఇచ్చిన హామీలను ఈవిడత జన్మభూమి కార్యక్రమంలో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. శాసనమండలి సభ్యులు అంగర రామ్మోహనరావు మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణం చేపట్టిన లబ్దిదారులకు ఇంకా బిల్లులు వారి బ్యాంకు ఖాతాలో జమకాలేదని వాటిని వెంటనే లబ్దిదారుల ఖాతాలో జమచేసేందుకు సంబంధితాధికారులకు ఆదేశాలివ్వాలని కోరారు. పాలకొల్లు శాసనసభ్యులు నిమ్మల రామానా యుడు మాట్లాడుతూ జిల్లాలో రైతులు రెండవపంటకు నీటి ఎద్దడి ఉన్నందున రైతులందరూ ఆందోళన చెందుతున్నందున మెయిన్ కాల్వకు ప్రస్తుతం 4200క్యూసెక్కులు నీరు విడుదల అవుతున్నం దున దానిని 5వేల క్యూసెక్కులకు పెంచితే రైతులు పూర్తిగా నారుమడులు పూర్తి చేసుకునేందుకు అవకాశం ఉన్నందున అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. నిడదవోలు శాసన సభ్యులు బూరుగుపల్లి శేషారావు మాట్లాడుతూ 2014 నుండి 2016 వరకూ ఆన్‌లైన్‌లో ఆర్‌సి నెంబర్లతో నమోదైన రేషన్ కార్డులు లబ్దిదారు లకు చేరలేదని ఆకార్డుదారులు 2017 ఆన్‌లైన్‌లో నమోదు చేయడానికి వీలుపడనందున వారికి కార్డులు మంజూరు చేసేందుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ లోగడ పెన్షన్ కోసం ధరఖాస్తు చేసినవారి ధరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని పరిశీలించి అర్హులైనవారికి ఈ జన్మభూమి కార్యక్రమంలో పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. నరసాపురం శాసనసభ్యులు బండారు మాధవనాయుడు మాట్లాడుతూ నరసాపురం పట్టణంలో ఇళ్లస్థలాలు లేని 2500 మంది లబ్దిదారులు ఉన్నారని వారికి ప్రభుత్వం తరపున భూములు కొనుగోలు చేసి పట్టాలు మంజూరు చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఉంగుటూరు శాసన సభ్యులు గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ జిల్లాలో పెన్షన్లు మంజూరుకు 10 వేల ధరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని పరిశీలించి అర్హులైనవారందరికీ పంపిణీ చేయాలని అలాగే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు కూడా పూర్తిస్థాయిలో అందిస్తే జన్మభూమి మా ఊరు కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు. గోపాలపురం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత జన్మభూమిలో రేషన్ కార్డులు కోసం వచ్చిన అర్జీలు ఇంకా పెండింగ్‌లో ఉన్నా యని వాటిని ఈ జన్మభూమిలో అర్హులైన వారందరికీ అందించి వారిలో సంతోషాన్ని నింపాలని ఇన్‌ఛార్జ్‌మంత్రి ప్రత్తిపాటి పుల్లారావును కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతి నిధులు, పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న మంత్రి మాణిక్యాలరావు

మొగల్తూరు, మనం న్యూస్ : బండి ముత్యాలమ్మ అమ్మవారిని దేవాదాయ ఖాశ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన మంత్రికి ఆలయ సిబ్బంది అర్చకులు ట్రస్ట్‌బోర్డు ఉత్సవకమిటి సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడతుడూ తీర గ్రామాల్లో ఎంతో భక్తిభావం కలిగిన బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఆలయ అభివృద్ధి భక్తుల సౌకర్యాలు కల్పనకు ఎంత భూమి అవసరం అయితే అంత భూమిని సేకరించి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా డార్‌మెంటరి భోజన వసతి హైజనిక్ టాయిలెట్స్, మంచినీరు, ప్రాథమిక వైద్యం, విద్య సాంస్క ృతిక కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాటుచే స్తామన్నారు. అమ్మవారికి విగ్రహం లేకుండా తాడి చె ట్టు కి ం ద నెలకొల్పిన రాళ్ళను పూజిస్తున్నారని గ్రామస్తులు భక్తులు సహకరిస్తే అమ్మవారి ఊహాచిత్రాన్ని రూపొందించి విగ్రహ నిర్మాణం చేసేందుకు సహకరిస్తావన్నారు. భూసేకరణకు అవసరమైన నిధులు సమకూరుస్తామన్నారు. ఆలయం మీదుగా 216 జాతీయ రహదారి విస్తరణ జరుగుతున్నందున భీమవరం మావుళ్ళమ్మ సోమేశ్వర స్వామి ఆలయం, పాలకొల్లు క్షీరారామం ఆలయాలకు బండి ముత్యాలమ్మ ఆలయంతో టెంపుల్ టూరిజంలో అనుసందానం చేసి మరింత భక్తుల తాకిడి బండి ముత్యాలమ్మ ఆలయం వద్ద ఉండే విధంగా శాఖపరమైన నిర్ణయాలు తీసుకుం టామన్నారు. మంత్రి వెంట ట్రస్ట్‌బోర్డు చైర్మన్ దాసరి అమ్మాజీ, బాబీ, బీజేపీ నాయకుడు గునిశెట్టి శ్రీనివాస్, మునికొట్టి వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.





నిజాయితీ గల రాజకీయ వేత్త అబ్బాయిరాజు

ఎమ్మెల్యే శివరామరాజు



మనం న్యూస్ ః రాజకీయాల్లో కలిదిండి రామ చంద్ర డ.రాజు (అబ్బాయిరాజు) లాంటి వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారని స్థానిక ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివ రావ ు రా జు అన్నారు. మండల కేంద్రమైన ఉండి, అబ్బాయి రాజు పార్కు లో రామచంద్రరాజు విగ్రహాన్నికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాయితీ గల రాజకీయాలు చేసిన వ్యక్తి అబ్బాయిరాజు అని కొనియాడారు. 5 సార్లు మంత్రి పదవులు చేసిన తన కంటు ఏమి సంపాదించుకోలేదని వాఖ్యానించారు. అబ్బాయిరాజు లాంటి వ్యక్తిని నేటి తరం యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. తన రాజకీయ గురువు అబ్బాయిరాజు అని గుర్తుచేసు కున్నారు. అబ్బాయిరాజు అడుగుజాడల్లో నడస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు నడిపిస్తున్నానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

రామకృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి



ఉండ్రాజవరం, మనం న్యూస్: చిరం జీవి యువత రాష్ట్ర అధ్యక్షుడు కటకం రామకృష్ణ కుమారుడు చైతన్య కృష్ణ (12) అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని దేవాదాయ దర్మదాయ శాఖ, మంత్రి పైడికొండల మాణిక్యాలరావు ఈ రోజు రామకృష్ణ కుటుంబాన్ని పరామర్శించారు. చిన్నతనంలో మృతి చెందటం చాలా బాధకరమన్నారు. చైతన్య కృష్ణకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి గూడెం బిజెపి కన్వీనర్, ఎన్ సోమేశ్వరరావు, నానాజీ పాల్గొన్నారు.

దినఫలం (జనవరి 1)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. దేవాలయాల సందర్శనకు అవకాశం ఉంది. కొత్త సంవత్సరం బాగానే మొదలవుతుంది. ఆదాయం ఆశాజనకంగా ఉంటుంది. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. వినోద కాలక్షేపం చేస్తారు.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఉద్యోగంలో కొత్త బాధ్యతలు మీద పడతాయి.శని, గురు గ్రహాలు ప్రతికూలంగా ఉండడం వల్ల ప్రతి పనీ ఆలస్యంగా పూర్తవుతుంటుంది.వృత్తి ఉద్యోగాల్లో పరిస్థితులు అనుకూలంగానే ఉంటాయికానీ,ఇంటిపరిస్థితులేప్రతికూలంగా ఉంటాయి.

మిథునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1.2. 3)

కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమలు ఫలిస్తాయి. పెళ్లి కుదిరే అవకాశం ఉంది. సమీప బంధువులొకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. పనులలో ఆటంకాలు ఎదురవుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. స్థాన చలనానికి అవకాశం ఉంది. ఆదాయం బాగానే ఉంటుంది. స్నేహితుల మీద డబ్బులు ఖర్చులు చేస్తారు. బంధువులు ముఖం చాటేస్తారు. మీ ఆరోగ్యం నిలకడగానే ఉంటుంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

కొత్త సంవత్సరం కొన్ని ప్రతికూలతలతో ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. ఇంటా బయటా ఒత్తిడి పెరుగుతుంది. తోబుట్టువులతో విభేదాలు తలెత్తవచ్చు. విందులు వినోదాల్లో పాల్గొంటారు.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

కొత్త సంవత్సర ప్రారంభం బాగానే ఉంటుంది. ఆదాయం పెరుగుతుంది. అయితే ఖర్చులు పెరుగుతాయి. కోర్టు కేసులు పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ఇంట్లో ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

కొత్త సంవత్సరం ఫలితాలు మిశ్రమంగా ఉన్నాయి. ఇంట్లో పిల్లలతో కాలక్షేపం చేస్తారు. ఇల్లు కొనాలనే ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగంలో బదిలీ సూచనలున్నాయి. బాధ్యతలు పెరుగుతాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

కొత్త సంవత్సరంలో బంధుమిత్రులతో శుభ కార్యాల్లో పాల్గొంటారు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ఆదాయానికి మించి ఖర్చు పెరుగుతుంది. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కుతారు. మానసిక ప్రశాంతత తగ్గుతుంది.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. బంధుమిత్రుల రాకపోకలు ఎక్కువవుతాయి. ఇల్లు మారే సూచనలున్నాయి. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది.

మకరం (ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ఠ 1,2)

కొత్త ఏడాది బాగానే ప్రారంభం అవుతుంది. నచ్చిన ఉద్యోగానికి మారతారు. ఖర్చులు ఆదాయంతో పోటీపడతాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టే అవకాశం ఉంది. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి.

కుంభం (ధనిష్ఠ 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3)

కొత్త సంవత్సరం బాగానే అనుకూలంగానే ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి ఢోకా ఉండదు. ప్రమోషన్ రావొచ్చు. పెళ్లి బాజాలు మోగుతాయి.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. వ్యాపారం లేదా స్వయం ఉపాధిలో ఉన్నవారికి ఇది అనుకూల సమయం. ఉద్యోగులకు ఆదాయ వ్యయాలు సమానంగా ఉంటాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.

రైతులకు తొమ్మిదిగంటల ఉచిత విద్యుత్ ఇవ్వాలి

జీలుగుమిల్లి, మనం,న్యూస్: చంద్రబాబు నాయుడు నాయకత్వం లోని తెలుగుదేశం ప్రభుత్వం 2014 ఎన్నికల సమయంలో ప్రకటించినవ్యవసాయానికి తొమ్మిది గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని, చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని వంకావారిగూడెం గ్రామానికి చెందిన ఏపి రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు తెల్లం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ లోని చాలామంది గిరిజన రైతులు వ్యవసాయాన్ని నమ్ముకుని వర్జీనియా పొగాకు,మొక్కజొన్న,వేరుశనగ ,వరి పంటలను పండిస్తున్నారని, వారందరూ బోర్ల పై ఆధారపడి వ్యవసాయం సాగిస్తుండడంతో విద్యుత్ ఉంటేనే పంటకు నీరందించే పరిస్థితి ఉందని తెలిపారు. ప్రభుత్వం 9 గంటలు విద్యుత్ ఇస్తాననడం తో నమ్మకంతో పంటలు వేశారని, కాని ప్రభుత్వం గత మూడున్నర ఏళ్లుగా రైతులను మోసం చేస్తూ 7 గంటలు మాత్రమే అదికూడా షిఫ్టల ప్రకారం ఇస్తుందని, దీంతో రైతులు పంటలు ఎండిపోయి తీవ్ర నష్టాల పాలు కావాల్సివస్తుందని అన్నారు



తెల్లం వెంకటేశ్వరరావు, (ఏపీ రైతు సంఘం నాయకుడు, వంకావారిగూడెం)

.రాష్ట్ర విభజన తర్వాత మిగులు విద్యుత్ ఉన్న మన రాష్ట్రంలో 9గంటల విద్యుత్ ఇవ్వలేక పోగా,ప్రక్కనే ఉన్న తెలంగాణ రాష్ట్రం లోని రైతులకు మాత్రం టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు నిరంతరం 9గంటల విద్యుత్ ఇస్తుందని, జనవరి 1వ తేదీ నుండి 24 గంటలు ఉచిత విద్యుత్ ఇస్తామని ప్రకటించిందని, అలాగే తెలంగాణలో సుమారు 1,65,000 ల విద్యుత్ మోటార్ల కనెక్షన్లు ఉండగా, ఏపి లో మాత్రం కేవలం 1,16,000 ల కనెక్షన్ లు మాత్రమే ఉన్నాయని ,మిగులు విద్యుత్ తక్కువ కనెక్షన్ లు వున్నా గాని ఈ ప్రభుత్వం 7 గంటలు విద్యుత్ సరిగా ఇవ్వలేకపోతుందని, మిగులు విద్యుత్ ఉన్నగాని రైతులను మోసం చేస్తుందని ఆయన తెలిపారు

.అసలే కొన్నిసంవత్సరాలుగా నష్టాలు చవి చూస్తున్న ఏజెన్సీ పొగాకు రైతులు విద్యుత్ సమస్యతో పంటలు ఎండిపోయి ఇంకా ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందని, మండలం లో ఇప్పటికీ పూర్తి స్థాయిలో ట్రాన్స్‌ఫార్మర్ లు ఏర్పాటు చేయలేదని దానితో వ్యవసాయ సీజన్ లో లోడ్ ఎక్కువతో ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయి పంటలు నాశనం అవుతున్నాయని, దానికి తోడు విద్యుత్ శాఖ లో ఉద్యోగుల కొరత ఉండడం తో ఏజెన్సీ లోని చాలా పంచాయతీలలో జూనియర్ లైన్ మెన్, లైన్ మెన్ లు లేకపోవడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగినప్పుడు ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ లను ఆశ్రయించాల్సి వస్తుందని అన్నారు. ఈ అంతరాయం సమయాన్ని కూడా ఇచ్చే ఏడు గంటల నుండి కోల్పోవడం తో కూలీ లకు పనిలేకపోయినా కూలి జీతం మాత్రం ఇవ్వాల్సిన పరిస్థితి ఉందని అన్నారు.ఇప్పటికైన అధికార టిడిపి ప్రభుత్వం కళ్ళు తెరిచి రైతులకు కనీసం 9గంటల విద్యుత్ ఇవ్వకపోతే రాబోయే కాలంలో ఏజెన్సీ రైతులు గట్టి బుద్ధి చెబుతారని రైతులు హెచ్చరిస్తున్నారు.

సేవా కార్యక్రమాల్లో వాసవి క్లబ్ ముందుండాలి

వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

ఏలేశ్వరం,మనం న్యూస్: ప్రజా సేవ చెయ్యడంలో వాసవి క్లబ్ ముందుండలని వాసవి క్లబ్ గవర్నర్ వెలగా వెంకట నగేష్ అన్నారు. పట్టణంలోని వాసవి కన్యకపరమేశ్వరి కల్యాణ మండపంలో ఆదివారం వాసవి క్లబ్ ప్లాటినమ్ కపుల్స్ నూత కార్యవర్గం ప్రమాణ స్వీకారం జరిగింది. ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ నూతన కార్యవర్గం తమ సేవలతో ప్రత్యేక గుర్తింపు పొందాలన్నారు. అనంతరం ప్రెసిడెంట్ గా అత్తులూరి సతీష్ కుమార్, సెక్రెటరీగా పాబోలు ప ద్వినారాయణ, ట్రెజరర్ గా పిరాట్ల విశ్వనాథ్, కార్యవర్గం సభ్యులు పాదర్తి



కె.వి.ఆర్ కె.సురేష్,రాతికింది సతీష్, వెల్లంపల్లి మురళీ, సి.హెచ్. సాయి సత్యరాజ్, డి. అజయ్ కుమార్, కాపగంటి మోహన్, ఎమ్.వి.ఎన్.కిషోర్, తెలనాయకుల మోహన్, పూర నాని, ఏల్చూరి రాజేంద్ర, కంచర్ల రమేష్, టి.జగన్ మోహనరావు,



గూగులే మూర్తి, గుర్రం శ్రీకాంత్ ప్రమాణ శ్రీకారం చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేవకి రాంబాబు, వాగు క ష, మెంట చిన్న నారాయణ, మెంటా ప్రేమ్ కుమార్, వాగు బుల్లియల్లంరాజు, నాగ బాబు, సతీష్ పాల్గొన్నారు.

దోషులను అరెస్టుచేయాలి

ముస్లిం నేత షేక్ అబ్దుల్ డిమాండ్

అమలాపురం,మనం న్యూస్: రాజమండ్రి లాలా చెరువు దగ్గర నూరాని మసీదు మౌజన్(చిన్నగురువు)ను అతి కిరాతంగా హత్యచేసిన దోషులు అందరినీ వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ముస్లిం సంఘ నాయకుడు, వైఎస్ఆర్ సిపి అమలాపురం పట్టణ అధ్యక్షులు ఎస్ఏ ఖాధర్ డిమాండ్ చేశారు. హిందూ ముస్లింలు అనాదిగాఎంతో అన్నదమ్ములుగా తిరుగుతున్న ఈ ప్రాంతంలో అలజడి సృష్టించటానికి ఇటువంటి కుట్రలకు పాల్పడుతున్నారని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ గట్టి చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.



మృతుని కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని, రూ.20లక్షలు బాధిత కుటుంబానికి అందజేసి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సంఘటనలో పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి దోషులను ఎంతటివారైనా అరెస్టుచేసి శిక్ష పడేలా చర్యలు చేపట్టాలని ముస్లిం సంఘ పెద్దలు కోరారు. ఈ సమావేశంలో రజా అబ్బాస్, షబ్బర్, కర్రార్,మూసా హుస్సేన్, మున్నా ఇమ్రాన్, వఫా అబ్బాస్, బజాజ, అబాబ్బస్ అలీ షెహెంషా, ఖాజాబాబు తదితరులు పాల్గొన్నారు.

హీరో షోరూం నందు ముగ్గులపోటీ, డ్రాయింగ్ కాంపిటేషన్

జంగారెడ్డిగూడెం, మనంన్యూస్: జంగారెడ్డిగూడెం సాయి సత్యన్ మోటార్స్ హీరో షోరూం నందు న్యూఇయర్ సందర్భంగా ముగ్గులపోటీ, డ్రాయింగ్ పోటీలను ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమం ఆలపాటి దుర్గాప్రసాద్, ఆలపాటి జయబ్రహ్మానందస్వామి వారి సమక్షంలో జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ బంగారు శివలక్ష్మి, సిఐ బాలరాజు, ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ విష్ణువర్ధన్, ట్రాఫిక్ ఎస్ఐ ఆనందరెడ్డి, పసుమర్తి రమాదేవి కౌన్సిలర్, సత్యవతి,రాజాన పండు తదితరులు పాల్గొని పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

వైసీపీ పల్లెనిద్ర

జీలుగుమిల్లి, మనంన్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాలలో నిర్వహిస్తున్న వైయస్ఆర్ కాంగ్రెస్ పల్లెనిద్ర మరియు రచ్చబండ కార్యక్రమాన్ని జీలుగుమిల్లి పంచాయితీ లోని చంద్రు రాజేశ్వరరావు కాలనీలో శనివారం రాత్రి నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు హాజరయ్యి కాలనీలో పల్లె నిద్ర చేశారు. ముందుగా గూడవల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బాలరాజు కాలనీలో రచ్చబండ నిర్వహించి కాలనీ వాసుల నుండి సమస్యలను, వినతులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రజలు డ్రైనేజి సమస్య, రేషన్ కార్డులు, ఫించన్లు , సిసి రోడ్ల పై తమ సమస్యలను వివరించగా చంద్రబాబు ప్రభుత్వం అబద్దపు వాగ్దానాలతో ప్రజలను మోసం చేసిందని, రాబోయే కాలంలో వచ్చేది జగనన్న ప్రభుత్వమేనని, జగన్ సీఎమ్ అయిన వెంటనే రచ్చబండలో వచ్చిన సమస్యలన్నీటిని ముందుగా పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో చిర్రిబాల రాజు, చిట్టిబోమ్మ శ్రీనివాసరావు, సర్పంచ్ మోడియం రామచంద్ర రావు, బూరుగు ప్రేమ్‌కు మార్, కక్కిరాల చక్రి, కక్కిరాల రాము, గుడెల్లి చంద్ర రావు,గుడెల్లి వెంకటే శ్వరరావు, బోంతు రవితేజ, చాటాత్రి భవానీ, కూంజా చినరాముడు, శీలం చినవెంకన్న,వెంకటలక్ష్మి,కాలనీవాసులుపాల్గొన్నారు.

గాడిదపాలు భలే రేటు

జీలుగుమిల్లి, మనం న్యూస్ : మండల కేంద్రం లో శనివారం కొంతమంది వీధుల్లో తిరుగుతూ గాడిదపాలు అమ్మడం ప్రత్యేకత సంతరించుకుంది. తెలంగాణ రాష్ట్రం లోని ఖమ్మం పట్టణం నుండి వచ్చిన కొంతమంది తమవెంట పెంపుడు గాడిదలను తీసుకొచ్చి,వీధుల వెంట తిరుగుతూ పాలను తీసి అమ్ముతున్నారు వారిలో ఐ.జానీ అనే గాడిద పాలు విక్రయదారుడిని వివరాలను అడుగగా ఇదే తమ వృత్తి అని గాడిదపాలు తాగడం వలన ఉబ్బసం,ఆయాసం,దీర్ఘకాల జలుబు మొదలైన వ్యాధులు పూర్తిగా నయం అవుతాయని తెలిపారు .గాడిదపాలను పెద్దలకు,పిల్లలకు పట్టించవచ్చని ఒకరోజు మూడు పూటలా తాగినట్లయితే ఉబ్బసం పూర్తిగా నయం అవుతుందని,పిల్లలకు జండూబామ్ సీసాలో పట్టే పరిమాణంలో,పెద్దలకు తమదగ్గర ఉన్న



.గాడిదపాలు అమ్ముతున్న యజమాని ఐ.జానీ.

గ్లాస్ లో పట్టే పరిమాణం లో పాలను తీసుకోవాలని తెలిపారు. పెద్దలకు అయితే గ్లాస్ పాలు రూ.450 పిల్లలకు రూ.350 లకు అమ్ముతామని అతను తెలిపాడు.వీరు గాడిదను వెంట తీసుకువచ్చి పాలు కొనేవారివద్దనే అప్పటికప్పుడు పాలను పితికి ఇవ్వడం ప్రత్యేకంగా చెప్పుకోవచ్చు. అలాగే తాము రాష్ట్రం లోని విజయవాడ,ఏలూరు,వైజాగ్,రాజమండ్రి,కాకినాడ,గుంటూరు,తదితర పట్టణాలలో కూడా ఇంటింటికి తిరిగి ఈ గాడిద పాలు అమ్ముతుంటామని చాలా మంది ఈ పాలను తాగడం వలన తమకున్న ఉబ్బసం,ఆయాసం, పూర్తిగా తగ్గి ఆరోగ్యంగా ఉన్నట్లు తెలుపుతారని వారు తెలిపారు .తమ పూర్వీకుల నుండి ఇదే వృత్తిపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నామని, గాడిద పాలు విశిష్టత తెలిసి కొంటేనే మాకు జీవనాధా రమని తెలిపారు.అలాగే నమ్మకం ఉంచి గాడిద పాలను సేవించినట్లయితే చాలా వరకు ఉబ్బసం వ్యాధిని నయంచేసుకొచ్చని వారుతెలు పుతున్నారు. ఏది ఏమైనా డాక్టర్ల సలహా తీసుకొని మాత్రమే ఉబ్బసం వ్యాధికి ఈ పాలను సేవించడం శ్రేయస్కరం అని కొంతమంది సలహా

రివర్ ఇన్ టూరిస్ట్ హోంను ప్రారంభించిన ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్

పోలవరం, మనం న్యూస్ : పోలవరం మండలంలోని పట్టిసీమ గోదావరి నది తీరాన రాజమహేంద్రి రిసార్ట్స్ ప్రయివేట్‌లిమిటెడ్ వారి రివర్ ఇన్ టూరిస్ట్ హోం ను పోలవరం ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు .అనంతరం ఆయన మాట్లాడుతూ ఆతిధ్య రంగంలో పేరెన్నిక గల కెఇఐ రాజమహేంద్రి ప్రవేట్ లిమిటెడ్ వారు పోలవరం పట్టిసీమ వీరభద్రస్వామి ఆలయం వద్ద గోదావరికృష్ణా నదుల సంగమానికి కారణమైన పట్టిసీమ ఎత్తిపోతల ప్రాంతంలో ఈ రివర్ ఇన్ ది టూరిస్ట్ హోం ను నెలకొల్పడం శుభపరిణామం అని అన్నారు. పాపికొండలు గోదావరి సందర్శనకై వచ్చు యాత్రికులకు అందుబాటు ధరలతో మంచిసేవలు అందించాలని, త్వరగ అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.రివర్ బే జనరల్ మేనేజర్ సురేష్ మాట్లాడుతూ పాపికొండలు సందర్శనంకై వచ్చు యాత్రికులకు అందుబాటు ధరలతో రూ.1500 నుండి రూ.1750ల టారిఫ్ గల ఎ.సి రూమ్‌లు, రుచికరమైన భోజనం గల రెస్టారెంట్‌లు , డార్మిటరీ మరియు ఫంక్షన్ హాల్ సదుపాయాలు, అహ్లాదకరమైన వాతావరణంలో 24 గంటలు సేవలందించడానికి సిద్దంగా ఉన్నామని



అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పారేపల్లి రామారావు, బొరగం శ్రీనివాస్, నల్లా రాం బాబు, పాపోలు గణపతిరత్తయ్య ఆఫరేషన్ మేనేజర్, డి.బాలజీసింగ్‌రమేష్,రివర్‌ఇన్‌సిబ్బంది పాల్గొన్నారు.

10లక్షల లీటర్ల పాల సేకరణ విశాఖ డెయిరి లక్ష్యం

జంగారెడ్డిగూడెం, మనం న్యూస్ :విశాఖ డెయిరీ పరిధిలో ప్రస్తుతం రోజుకు ఏడు లక్షల లీటర్ల పాలను సేకరిస్తున్నామని, పాలసేకరణను 10 లక్షల లీటర్లకు పెంచాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నామని విశాఖ డెయిరి పశ్చిమగోదావరి జిల్లా మేనేజరు బి.శ్రీనివాసరావు తెలిపారు.జంగారెడ్డిగూడెం పాల శీతలీకరణ కేంద్రం పరిధిలో జంగారెడ్డిగూడెం, ద్వారకతిరుమల, జీలుగుమిల్లి, మండలాల్లోని 31 పాలసేకరణ కేంద్రాల రైతులు, ఏజంట్లకు 4.5లక్షల ప్రోత్సాహక నగదు బహుమతులు, క్యాలెండర్లు, దుస్తులను జంగారెడ్డిగూడెం యూనిట్ వద్ద



శనివారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా పాడిరైతుల సంక్షేమానికి విశాఖడెయిరి కృషి చేస్తుంద న్నారు.పాలను అధిక ధర రాయితీపై పశుదాణా, వ్యాక్సిన్లు అందిస్తున్నామన్నారు.జనశ్రీ భీమా పధకాన్ని రైతులకు అమలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శ్రీనివాసరావు, సిబ్బంది శ్రీను,సూర్ల ప్రకాశరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విలీన మండలాలో ఉపాధ్యాయులను నియమించాలి

కుక్కునూరు (మనం న్యూస్) : విలీన మండలాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (యస్ యఫ్ఐ) పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి పి సాయిక్రిష్ణ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. కుక్కునూరు లోని మండల ప్రజాసంఘాల కార్యాలయంలో విద్యార్థి సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం కాల్పుల సాయి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా యస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.సాయిక్రిష్ణ మాట్లాడుతూ విలీన మండలాలైన కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైంద ని ఆయన మండిపడ్డారు. నిర్వాసితుల సమస్యలపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పని కారణంగా విద్యార్థులో గందరగోళ పరిస్థితి నెలకొందని అన్నారు. పాఠశాలల్లో, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పరీక్షల కేంద్రంగా ఉన్న స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కనీస సౌకర్యాలు లేవని విద్యార్థులకు ప్రాథమికంగా ఉండాల్సిన వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనిపిస్తోందని రానున్న కాలంలో పోరాటాలు ఈ కార్యక్రమంలోయస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు హేమంత్, నాయకులు డి.చిత్రాలు, యస్ నవీన్, బివరలక్ష్మి, జిఅనూష, డి. సరోజ, వి.నాగమణి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు మంచిరోజులు వచ్చాయి



కామవరపుకోట, మనంన్యూస్ :2019లో ఇటు ఆంధ్రాలో, అటు తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ పార్టియేనని చెక్‌పోస్ట్ పంతులు జోష్యం చెప్పారు.బిజెపి, టిడిపి కలిసి రాష్ట్ర ప్రజల సొమ్మును దోచుకుంటున్నారని,ప్రజలకు అందవలసిన సంక్షేమ పధకాలు,నిధుల మంజూరులో జాప్యం ను ప్రతిపక్ష పార్టీ వైయస్‌ఆర్‌సిపి నాయకుడు జగన్మోహన్‌రెడ్డి కూడ ఖండించడంలేదని దానికి కారణం ఆయనకు ఆయనపై సిబిఐ కేసుల భయమేనని అన్నారు. ఇటు పోలవరం నియోజకవర్గంలో గాని, అటు చింతలపూడి నియోజకవర్గంలో ఎత్తిపోతల పధకం పనులు సజావుగా సాగడంలేదని అదే వైయస్ రాజశేఖర్‌రెడ్డి బ్రతికి వుంటే చింతలపూడి ఎత్తిపోతల పథకం,పోలవరం ప్రాజెక్టు కూడా ఎప్పుడో పూర్తిచేసి ఉండేవారని అన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే గాని, ఎంపి గాని ఎవరికి వాళ్ళు సొంత లాభాల కోసమే పాకులాడుతున్నారని,కనీసం రైతులు పడుతున్న కష్టాలను చూసి ఎప్పుడైన రైతుల దగ్గరకు పోయారా అని. వైయస్ రాజశేఖర్‌రెడ్డి పాలనలో పల్లె నిద్ర కార్యక్రమం ఏర్పాటుచేసి ఎమ్మెల్యేలు,ఎంపి లు గ్రామాలలోని జనాలతో ఆ రాత్రి పడుకుని వాళ్ళ కష్ట నష్టాలు తెలుసుకునేవారని అన్నారు. నేడు మంత్రులు, ఎమ్మెల్యేలు వచ్చారు..వెళ్ళారా..అంతేగాని అభివృద్ధి పూర్తిగా శూన్యం అని అన్నారు.

వికలాంగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

పెనుమర్తి



జంగారెడ్డిగూడెం, మనంన్యూస్ : అమ్మానాన్నవికలాంగులసంక్షేమ సేవా సంస్థలో పెనుమర్తి రామ్‌కుమార్ ఒక రోజు ముందు గా విచ్చేసి దివ్యాంగుల సమక్షములో కేక్ కటింగ్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు అందించారు. దివ్యాంగులను మంచి మనస్సుతో ఆశీర్వదించారు. పెనుమర్తి రామ్‌కుమార్ చేతుల మీదుగా దివ్యాంగులకు స్వీట్స్, హాట్, ఫ్రూట్స్, విందు భోజనము మరియు దుప్పట్లు పంచి దివ్యాంగులను ఆనందపరిచారు.ఈ కార్యక్రమంలో సంస్థ సెక్రటరీ ఎమ్.నాగరాజు, ప్రెసిడెంట్ డి.ఆంజనేయులు కూడా దివ్యాంగులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెనుమర్తి రామ్‌కుమార్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

బిసి సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధిగా పామర్తి నాగరాజు

జంగారెడ్డిగూడెం, మనంన్యూస్ :బిసి చైతన్య సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధిగా పామర్తి నాగరాజు ను నియమింప బడ్డారు.రాష్ట్ర అధ్యక్షులు వెలగల దుర్గారావు నుండి నియమాకపు ఉత్తర్వులు అందుకునారు.బిసి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని పామర్తి నాగరాజు తెలిపారు.బిసి రుణాలు కేటాయింపులో ప్రభుత్వాలు వివక్ష చూపుతున్నాయని అన్నారు.రాష్ట్రంలో బిసి సబ్‌ప్లాన్ ఏర్పాటుతో పాటు బిసి విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్‌కు కృషి చేస్తానన్నారు.పామర్తి నాగరాజు ఈ పదవి ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు వెగల దుర్గారావుకి, రాష్ట్ర కార్యదర్శి కడలి గాంధీకి జిల్లా అధ్యక్షులు పాలిన సత్యనారాయణ కి కృతజ్ఞతలు తెలిపారు.

నూతన సంవత్సరంలో చెడు సంస్కృతికి యువత దూరంగా ఉండాలి



బుట్టాయగూడెం మెయిన్ సెంటర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజాసంఘాలు.

బుట్టాయగూడెం : మనంన్యూస్: విష సంస్కృతికి, పాశ్చిత్య సంస్కృతికి వ్యతిరేకిస్తూ పీడీఎస్‌యు, పీవైఎల్, పీవోడబ్ల్యు సంఘాల ఆద్వర్యంలో మెయిన్ సెంటర్‌లో ఆదివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా పీడీఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సరియం రామ్మోహనరావు మాట్లాడుతూ నూతన సంవత్సర ఉత్సవాలు పేరుతో యవత చెడు మార్గ పడుతున్నారని అన్నారు. డిసెంబర్ 31న రాత్రి విద్యార్దులు, యువత మందు పార్టీలు, చిందులు వేస్తు ఇబ్బందులుకు గురౌతున్నారని తెలిపారు. దీని పర్యవసనంగా అనేక కుటుంబాలు రోడ్డుతున్నాయని తెలిపారు. కార్పోరేట్ పెట్టుబడి దారులు నూతన సంవత్సరం సందర్బంగా వ్యాపారం కోసం విదేశి సంస్కృతిని సంప్రదాయాలను ఇక్కడ అమలు చేస్తున్నారని తెలియజేసారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని తెలిపారు. నూతన సంవత్సరంలో విద్యార్థి, యువత ప్రజాసమస్యలపై పోరాటం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ నాయకులు వెట్టి భారతి, టి.బాబురావు, ఈ.భూషణం, పోతిరెడ్డి, రాజు, మంగ, వెంకటలక్ష్మీ తదితరులు ఉన్నారు.

10
మనం మార్గం
సోమవారం
1 | జనవరి
2018
www.manamnews.com

దక్షిణ భారతదేశంలో అత్యంత ఎత్తైన రాష్ట్రం ఏది?

1. కిందివాటిలో ట్రోపియన్ నైసర్గిక స్వరూపంగా దేన్ని అభివర్ణిస్తారు?
1) దక్కన్ పీఠభూమి
2) ఉత్తర మైదానాలు
3) పశ్చిమ కనుమలు
4) తూర్పు కనుమలు

2. హరిశ్చంద్ర కొండలు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?
1) మహారాష్ట్ర 2) గుజరాత్
3) ఛత్తీస్‌గఢ్ 4) అసోం

3. కిందివాటిలో సరికాని జత ఏది?
1) అజంతా గుహలు - మహారాష్ట్ర
2) బాబుబుడాన్ కొండలు - అసోం
3) పళని కొండలు - తమిళనాడు
4) వావుల్‌మలై శిఖరం - కర్ణాటక

4. నీలగిరి కొండల్లో ఎత్తైన శిఖరం ఏది?
1) అనైముడి 2) ఉదకమండలం
3) దొడబెట్ట 4) కల్సూబాయ్

5. పశ్చిమ కనుమలకు సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?
1) ఇవి ఉత్తరాన తపతి నది నుంచి దక్షిణాన కన్యాకుమారి వరకు విస్తరించి ఉన్నాయి
2) తూర్పు కనుమలతో పోలిస్తే వీటి ఎత్తు తక్కువ
3) ఇవి పీఠభూమి వైపు కంటే అరేబియా సముద్రం వైపు అధికంగా వాలి ఉంటాయి
4) ఇవి సుమారు 1600 కి.మీ. పొడవు విస్తరించి ఉన్నాయి

6. జీవవైవిధ్య ప్రాంతమైన 'సైలెంట్ వ్యాలీ' ఏ రాష్ట్రంలో ఉంది?
1) కేరళ 2) కర్ణాటక
3) తమిళనాడు 4) పశ్చిమ బెంగాల్

7. దక్షిణ భారతదేశంలో అత్యంత ఎత్తైన రాష్ట్రం ఏది?
1) మహారాష్ట్ర 2) తెలంగాణ
3) గోవా 4) కర్ణాటక

8. దిల్వారా దేవాలయం ఏ పర్వతాల్లో ఉంది?
1) వింధ్య పర్వతాలు
2) సాత్పూర పర్వతాలు
3) సహ్యాద్రి పర్వతాలు
4) ఆరావళి పర్వతాలు

9. పశ్చిమ కనుమల్లో, ద్వీపకల్ప పీఠభూమిలో అతి ఎత్తైన శిఖరం ఏది?
1) గురుశిఖర్ 2) అనైముడి
3) సారామతి 4) దూప్‌గఢ్

10. అనైముడి శిఖరం ఏ రాష్ట్రంలో ఉంది?
1) కర్ణాటక 2) కేరళ
3) తమిళనాడు 4)మహారాష్ట్ర

11. పర్వతాలు, ఎత్తైన శిఖరాలకు సంబంధించి కిందివాటిలో సరికాని జత ఏది?
1) ఆరావళి పర్వతాలు - గురుశిఖర్
2) అన్నామలై కొండలు - అనైముడి
3) సాత్పూర శ్రేణులు - దూప్‌గఢ్
4) రాజమహల్ కొండలు - సారామతి

12. సాత్పూర శ్రేణులు ఏయే నదుల మధ్య విస్తరించి ఉన్నాయి?
1) నర్మద, సోన్ 2) నర్మద, తపతి
3) నర్మద, చంబల్ 4) తపతి, చంబల్

13. గ్రానరీ ఆఫ్ కేరళ అని పిలిచే కనుమ ఏది?
1) బోర్ ఘాట్ 2) థాల్ ఘాట్
3) బాల్ ఘాట్ 4) పాల్ ఘాట్

14. కొడైకెనాల్ వేసవి విడిది కేంద్రం ఏ కొండల్లో ఉంది?
1) పళని కొండలు
2) నీలగిరి కొండలు
3) అన్నామలై కొండలు
4) ఇలైమలై కొండలు

15. వింధ్య పర్వతాలు, సాత్పూర పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?
1) తపతి 2) నర్మద
3) సోన్ 4) చంబల్

16. సాత్పూర, అంజతా పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?
1) తపతి 2) నర్మద
3) సబర్మతి 4) గోదావరి

17. మౌంట్ అబూ వేసవి విడిది కేంద్రం ఏ పర్వతాల్లో ఉంది?
1) సాత్పూర పర్వతాలు
2) వింధ్య పర్వతాలు
3) సహ్యాద్రి పర్వతాలు
4) ఆరావళి పర్వతాలు

18. రూఫ్ ఆఫ్ ది సౌత్ అని ఏ రాష్ట్రాన్ని పిలుస్తారు?
1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
3) ఛత్తీస్‌గఢ్ 4) కర్ణాటక

19. భారతదేశాన్ని ఉత్తర, దక్షిణ భాగాలుగా విభజించే పర్వత శ్రేణులేవి?
1) ఆరావళి పర్వతాలు
2) పశ్చిమ కనుమలు
3) వింధ్య, సాత్పూర పర్వతాలు
4) సహ్యాద్రి పర్వతాలు

20. క్వీన్ ఆఫ్ హిల్‌స్టేషన్స్ అని దేన్ని పిలుస్తారు?
1) మౌంట్ అబూ 2) ఊటీ
3) కొడైకెనాల్ 4) పచ్‌మరి

21. పచ్‌మరి వేసవి విడిది కేంద్రం ఏ కొండల్లో ఉంది?
1) మహదేవ్ కొండలు
2) కైమోర్ శ్రేణులు
3) రాజమహల్ కొండలు
4) పళని కొండలు

22. పశ్చిమ కనుమలు, తూర్పు కనుమలు ఎక్కడ కలుసుకుంటాయి?
1) కార్డమమ్ 2) షవరాయ్
3) పళని 4) నీలగిరి

23. మైకాల్ పర్వత శ్రేణి ఎక్కడ వ్యాపించి ఉంది?
1) రాజస్థాన్ 2) తమిళనాడు
3) హరియాణా 4) ఛత్తీస్‌గఢ్

24. భారత ద్వీపకల్పంలో సహ్యాద్రి పర్వత శ్రేణి అని పిలిచే పర్వత శ్రేణి ఏది?
1) పశ్చిమ కనుమలు
2) నీలగిరి పర్వతాలు
3) తూర్పు కనుమలు
4) సాత్పూర పర్వతాలు

25. షవరాయ్ పర్వతాలు ఏ రాష్ట్రంలో విస్తరించి ఉన్నాయి?
1) కేరళ 2) కర్ణాటక
3) తమిళనాడు 4) గుజరాత్

26. హిమాలయ పర్వత వ్యవస్థ ఏ యుగానికి చెందింది?
1) పూర్వ కేంబ్రియన్



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
జాగ్రఫీ

2) పేలియోజోయిక్
3) మీసోజోయిక్ 4) టెర్షియరీ

27. ఉత్కళ మైదానంలో ఉన్న ప్రముఖ డెల్టా ఏది?
1) పెన్నా 2) కావేరి
3) మహానది 4) గంగానది

28. జతపరచండి

తీరం	రాష్ట్రం
i. సర్కార్ తీరం	a. పశ్చిమ బెంగాల్
ii. వంగ తీరం	b. ఒడిశా
iii. కోరమాండల్ తీరం	c. ఆంధ్రప్రదేశ్
iv. ఉత్కళ తీరం	d. తమిళనాడు

1) i-b, ii-c, iii-d, iv-a
2) i-c, ii-b, iii-d, iv-a
3) i-c, ii-a, iii-b, iv-d
4) i-c, ii-a, iii-d, iv-b

29. దివైర్, దేసూరి, పిప్లిఘాట్ తదితర కనుమలు ఏ పర్వత శ్రేణుల్లో ఉన్నాయి?
1) పశ్చిమ కనుమలు
2) తూర్పు కనుమలు
3) ఆరావళి పర్వతాలు
4) వింధ్య, సాత్పూర పర్వతాలు

30. థాల్ ఘాట్, బోర్ ఘాట్, పాల్ ఘాట్ తదితర కనుమలు ఏ పర్వతాల్లో ఉన్నాయి?
1) వింధ్య పర్వతాలు
2) సాత్పూర శ్రేణులు
3) పశ్చిమ కనుమలు
4) తూర్పు కనుమలు

31. కల్సూబాయ్ శిఖరం ఏ రాష్ట్రంలో ఉంది?
1) మహారాష్ట్ర 2) కేరళ
3) కర్ణాటక 4) తమిళనాడు

32. కేరళలో నీలగిరి కొండల తర్వాత విస్తరించి ఉన్న పశ్చిమ కనుమలను ఏమంటారు?
1) బాబు బుడాన్ కొండలు
2) ఇలైమలై పర్వతాలు
3) పంచమలై కొండలు
4) కైమూర్ పర్వత శ్రేణి

33. కిందివాటిలో అతిపురాతన ముడుత పర్వతాలేవి?
1) హిమాలయాలు
2) ఆరావళి పర్వతాలు
3) పశ్చిమ కనుమలు
4) వింధ్య పర్వతాలు

34. గౌరీశంకర్ శిఖరం ఏ పర్వతాల్లో ఉంది?
1) హిమాలయాలు
2) సహ్యాద్రి పర్వతాలు
3) తూర్పు కనుమలు
4) సాత్పూర పర్వతాలు

35. భారతదేశంలోనే ఎత్తైన జోగ్/జొరసొప్పా జలపాతం ఏ నదిపై ఉంది?
1) కావేరి నది 2) శివ సముద్రం
3) జోగ్ నది 4) శరావతి

36. తూర్పు కనుమలు ఏ శిలలతో ఏర్పడ్డాయి?
1) బసాల్ట్, నీస్ 2) గ్రానైట్, బసాల్ట్
3) ఖోండాలైట్, షిస్ట్
4) ఖోండాలైట్, చార్నోకైట్

37. కిందివాటిలో సరికాని జత ఏది?
1) మెరీనా బీచ్ - తమిళనాడు
2) కోవలం బీచ్ - కేరళ
3) మైపాడు బీచ్ - ఆంధ్రప్రదేశ్
4) గంగాసాగర్ బీచ్ - గుజరాత్

38. కిందివాటిలో తమిళనాడుకు చెందని కొండలేవి?
1) జువ్వాది కొండలు
2) మైకాల్ పర్వతాలు
3) గొండుమలై కొండలు
4) పంచమలై కొండలు

39. కేరళలోని తీరాన్ని ఏమంటారు?
1) కెనరా తీరం 2) కొంకణ్ తీరం
3) మలబార్ తీరం 4) చోళ తీరం

40. అష్టముడి, వెంబనాడ్ సరస్సులు ఏ తీరంలో ఉన్నాయి?
1) కోరమండల్ 2) కొంకణ్
3) మలబార్ 4) వంగ

41. ఆటుపోటులకు ప్రసిద్ధి చెందిన మైదానం?
1) ఉత్కళ మైదానం
2) గుజరాత్ మైదానం
3) కొంకణ్ మైదానం
4) కేరళ మైదానం

42. మహారాష్ట్రలోని తీర మైదానాన్ని ఏమని పిలుస్తారు?
1) మలబార్ మైదానం
2) వంగ మైదానం
3) కొంకణ్ మైదానం
4) రాణ్ ఆఫ్ కచ్ మైదానం

43. లాగూన్లు, కాయల్స్‌కు ప్రసిద్ధి చెందిన తీరం ఏది?
1) మలబార్ తీరం 2) ఉత్కళ తీరం
3) కొంకణ్ తీరం 4) వంగ తీరం

44. దక్కన్ పీఠభూమికి, కొంకణ్ మైదానానికి మధ్య ఉన్న ముఖ్యమైన దారులేవి?
1) థాల్‌ఘాట్, పాల్‌ఘాట్
2) పాల్‌ఘాట్, పెన్‌కోట్టై ఖాళీ ప్రదేశం
3) పాల్‌ఘాట్, బోర్‌ఘాట్
4) బోర్‌ఘాట్, థాల్‌ఘాట్

45. మహారాష్ట్రలో అతి ఎత్తైన గిరి విహార స్థలం ఏది?
1) పంచ్‌గని 2) మహాబలేశ్వర్
3) మతేరాన్ 4) చికల్‌దారా

46. మలబార్ తీరంలోని వెనుక జలాలను ఏమని పిలుస్తారు?
1) కొర్స్ 2) థరియన్
3) కాయల్స్ 4) కోస్

47. కళింగ తీరమైదానం ఏ రాష్ట్రంలో విస్తరించి ఉంది?
1) పశ్చిమ బెంగాల్ 2) ఆంధ్రప్రదేశ్
3) ఒడిశా 4) కర్ణాటక

48. కిందివాటిలో తూర్పు కనుమలకు చెందని కొండలేవి?
1) పంచమలై కొండలు
2) షెవరాయ్ కొండలు
3) పాలకొండలు 4) పళని కొండలు

49. నిమజ్జిత తీరం అని దేన్ని పిలుస్తారు?
1) రాణ్ ఆఫ్ కచ్ తీరం
2) కోరమండల్ తీరం
3) మలబార్ తీరం 4) కొంకణ్ తీరం

50. బసాల్ట్ నేలలకు ప్రసిద్ధి చెందిన తీర మైదానం ఏది?
1) కొంకణ్ మైదానం
2) కెనరా మైదానం
3) మలబార్ మైదానం
4) వంగ మైదానం

51. యాలకుల కొండలు ఏ రాష్ట్రంలో విస్తరించి ఉన్నాయి?
1) కర్ణాటక 2) గోవా
3) కేరళ 4) మహారాష్ట్ర

52. పశ్చిమ కనుమలు.. నీలగిరి కొండలను ఏ ప్రాంతంలో కలుస్తాయి?
1) గూడూరు 2) గుడలూరు
3) కొడైకెనాల్ 4) కన్యాకుమారి

సమాధానాలు

1) 3;	2) 1;	3) 2;	4) 3;
5) 2;	6) 1;	7) 4;	8) 4;
9) 2;	10) 2;	11) 4;	12) 2;
13) 4;	14) 1;	15) 2;	16) 1;
17) 4;	18) 4;	19) 3;	20) 2;
21) 1;	22) 4;	23) 4;	24) 1;
25) 3;	26) 4;	27) 3;	28) 4;
29) 3;	30) 3;	31) 1;	32) 2;
33) 2;	34) 1;	35) 4;	36) 4;
37) 4;	38) 2;	39) 3;	40) 3;
41) 2;	42) 3;	43) 1;	44) 4;
45) 2;	46) 3;	47) 3;	48) 4;
49) 3;	50) 1;	51) 3;	52) 2.

ప్రవేశాలు
బిట్‌శాట్ - 2018

దేశంలోనే ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థ.. బిట్స్ పిలానీ 2018లో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే బిట్‌శాట్-2018కి ప్రకటన విడుదల చేసింది.

- **కోర్సులు:** బీఈ (కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, కెమికల్ ఇంజనీరింగ్, బయోటెక్నాలజీ.
- **అర్హత:** 60 శాతం అగ్రిగేట్ మార్కులతో ఇంటర్మీడియెట్ ఎంపీసీ/10+2 ఉత్తీర్ణత. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీల్లో ప్రతి సబ్జెక్టులో 50 శాతం మార్కులు రావాలి.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- దరఖాస్తు రుసుం: రూ.2750 (మహిళలకు రూ.2250)
- ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: మార్చి 13, 2018
- వెబ్‌సైట్: **www.bitsadmission.com**

ప్రపంచంలో అత్యంత ఖరీదైన నగరం ఏది?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
కరెంట్ అఫైర్స్

1. 2017 జూలై 13న చైనాకు చెందిన మానవ హక్కుల కార్యకర్త లియు జియవోబో మరణించారు. ఆయనకు నోబెల్ శాంతి బహుమతి ఏ సంవత్సరంలో లభించింది?
1) 2008 2) 2009
3) 2010 4) 2011

2. 2017 జూలైలో 18వ ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ (ఐఫా) అవార్డుల ఉత్సవాన్ని ఏ నగరంలో నిర్వహించారు?
1) మాడ్రిడ్ 2) న్యూయార్క్
3) టోరాంటో 4) దుబాయ్

3. 2017 జూలై 15న ప్రతిష్టాత్మక వింబుల్డన్ మహిళల సింగిల్స్ టెన్నిస్ టైటిల్‌ను కైవసం చేసుకున్న క్రీడాకారిణి ఎవరు?
1) వీనస్ విలియమ్స్
2) ఏంజెలిక్ కెర్బర్
3) గార్బిన్ ముగురుజా
4) కరోలిన్ వోజ్నియాకి

4. 2017 మార్చిలో 'సెంటర్స్ ఫర్ మెడికేర్ అండ్ మెడికెయిడ్ సర్వీసెస్'కు సారథిగా నియమితురాలైన భారతీయ అమెరికన్ ఎవరు?
1) అంజలి త్రిపాఠి 2) టీనా షా
3) ప్రమీలా జయపాల్ 4) సీమా వర్మ

5. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని ఏ తేదీన నిర్వహిస్తారు?
1) మార్చి 12 2) మార్చి 15
3) ఏప్రిల్ 12 4) ఏప్రిల్ 15

6. గొల్లపూడి శ్రీనివాస్ జాతీయ అవార్డు (2016)కు ఏ దర్శకుడిని ఎంపిక చేశారు?
1) రామ్ మధ్వానీ 2) రామ్‌రెడ్డి
3) హేమంత్‌రావు
4) రాజేంద్రసింగ్ బాబు

7. 2017 మార్చిలో అమెరికాలో ప్రతిష్టాత్మక 'రీజెనెరాన్ సైన్స్ టాలెంట్ సెర్చ్' పోటీలో మొదటి స్థానంలో నిలిచిన భారతీయ అమెరికన్ టీనేజర్ ఎవరు?
1) ఇంద్రాణి దాస్ 2) అర్జున్ రమణి
3) అర్చనా వర్మ 4) వృందా మదన్

8. కిందివాటిలో ప్రస్తుతం ఏ దేశానికి మహిళా ప్రధానమంత్రి లేరు?
1) నార్వే 2) బంగ్లాదేశ్
3) యునైటెడ్ కింగ్‌డమ్
4) నెదర్లాండ్స్

9. బ్రిటన్‌కు చెందిన 'టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ (టీహెచ్ఈ)' 2017కు ప్రకటించిన ఉత్తమ యూనివర్సిటీల ర్యాంకింగ్స్‌లో 8వ ర్యాంక్ సాధించిన భారత విద్యా సంస్థ ఏది?
1) భారతీయార్ యూనివర్సిటీ - కోయంబత్తూర్
2) ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, బెంగళూరు
3) జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ, న్యూఢిల్లీ
4) విశ్వభారతి యూనివర్సిటీ - కోల్‌కతా

10. ప్రపంచ మూత్రపిండాల దినోత్సవాన్ని (వరల్డ్ కిడ్నీ డే) ఏ రోజున నిర్వహిస్తారు?
1) జనవరి రెండో గురువారం
2) ఫిబ్రవరి రెండో గురువారం
3) మార్చి రెండో గురువారం
4) ఏప్రిల్ రెండో గురువారం

11. ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
1) సుభాష్ గార్గ్ 2) శక్తికాంత దాస్
3) మైకేల్ పాత్రా 4) బి.పి.కనుంగో

12. భారత ప్రభుత్వం.. బ్రిటిష్ విధానానికి అనుగుణంగా ఏప్రిల్ - మార్చి ఆర్థిక సంవత్సరాన్ని ఎప్పుడు ఆమోదించింది?
1) 1857 2) 1867
3) 1877 4) 1887

13. కోర్టు ధిక్కార కేసులో జస్టిస్ సీఎస్ కర్ణన్‌కు సుప్రీంకోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ఆయన ఏ హైకోర్టుకు న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్నారు?
1) ఢిల్లీ హైకోర్టు 2) కలకత్తా హైకోర్టు
3) పాట్నా హైకోర్టు
4) గుజరాత్ హైకోర్టు

14. ఏప్రిల్ - మార్చి ఆర్థిక సంవత్సర విధానానికి స్వస్తి పలికి, జనవరి - డిసెంబర్ ఆర్థిక సంవత్సరానికి మారాలని సూచించిన ఆర్థిక వ్యవహారాల స్థాయి సంఘానికి నేతృత్వం వహించిందెవరు?
1) మల్లికార్జున్ ఖర్గే 2) పి.చిదంబరం
3) సచిన్ పైలట్ 4) వీరప్ప మొయిలీ

15. న్యూయార్క్‌లో ఇటీవల నిర్వహించిన వేలంలో ప్రఖ్యాత భారతీయ చిత్రకారుడు రాజా రవివర్మ వేసిన ఏ చిత్రం రూ.11 కోట్లకు అమ్ముడుపోయింది?
1) శకుంతల 2) అహల్య
3) దమయంతి 4) సరస్వతి

16. మార్టిన్ లండ్‌స్టెడ్ ఏ కంపెనీకి ప్రెసిడెంట్, సీఈవోగా ఉన్నారు?
1) ఫోర్డ్ 2) వోల్వో
3) జనరల్ మోటార్స్ 4) టయోటా

17. ఎకనమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ (ఈఐయూ) నివేదిక ప్రకారం ప్రపంచంలో నివాసయోగ్యమైన అత్యంత చౌక నగరం?
1) ఆల్మటి, కజకిస్థాన్
2) లాగోస్, నైజీరియా
3) కరాచీ, పాకిస్థాన్
4) బుకారెస్ట్, రుమేనియా

18 ఎకనమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ సర్వే ప్రకారం భారత్‌లో అత్యంత చౌక అయిన నగరం ఏది?
1) చెన్నై 2) ముంబై
3) బెంగళూరు 4) న్యూఢిల్లీ

19. ప్రపంచంలో అత్యంత ఖరీదైన నగరం ఏది?
1) హాంగ్‌కాంగ్ 2) సింగపూర్
3) జ్యూరిచ్ 4) కోపెన్‌హాగెన్

20. భారత్‌లో పర్యటించిన షౌకతాలీ సోధున్ ఏ దేశానికి ఉప ప్రధానమంత్రి
1) అజర్‌బైజాన్ 2) మాల్దీవులు
3) ఆర్మీనియా 4) మారిషస్

21. ప్రముఖ బహుళజాతి ఉత్పత్తి సంస్థ వోల్వో ఏ దేశానికి చెందింది?
1) స్వీడన్ 2) నార్వే
3) నెదర్లాండ్స్ 4) జర్మనీ

22. కె.సి.కె అంతర్జాతీయ అవార్డులను ఏ రంగంలో విశిష్ట కృషి చేసినవారికి ప్రదానం చేస్తారు?
1) చలనచిత్ర రంగం 2) పత్రికా రంగం
3) సామాజిక సేవ 4) ప్రజా సేవ

23. ఫోర్బ్స్ 'ప్రపంచ బిలియనీర్లు - 2017' జాబితాలో ముకేశ్ అంబానీకి ఏ స్థానం లభించింది?
1) 31 2) 41 3) 33 4) 43

24. ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితాలో రెండో స్థానాన్ని పొందిన వారెన్ బఫెట్ ఏ సంస్థకు అధిపతి?
1) అమెజాన్ 2) ఒరాకిల్
3) వెరైజాన్ 4) బెర్క్‌షైర్ హతవే

25. ఫార్చ్యూన్ 'ప్రపంచంలోని 50 మంది గొప్ప నాయకుల' జాబితాలో 26వ స్థానం దక్కించుకున్న భారతీయ మహిళ ఎవరు? (ఈ జాబితాను 2017, మార్చిలో విడుదల చేశారు)
1) కిరణ్ మజుందార్ షా
2) చందా కొచ్చర్
3) సావిత్రి జిందాల్
4) అరుంధతీ భట్టాచార్య

26. ఫార్చ్యూన్ ప్రపంచంలోని 50 మంది గొప్ప నాయకుల జాబితాలో అగ్రస్థానం ఎవరికి లభించింది?
1) థియో ఎప్‌స్టిన్ 2) జాక్ మా
3) పోప్ ఫ్రాన్సిస్ 4) మెలిందా గేట్స్

27. ఇంటర్నెట్ సంస్థ టికోనా నెట్‌వర్క్స్‌కు చెందిన 4జీ వ్యాపారాన్ని రూ.1600 కోట్లకు కొనుగోలు చేసిన సంస్థ ఏది?
1) వొడాఫోన్ 2) ఎయిర్‌టెల్
3) రిలయన్స్ జియో 4) బీఎస్ఎన్ఎల్

28. 'స్టేట్ ఆఫ్ ది ఇయర్' పురస్కారాన్ని ప్రముఖ టీవీ చానల్ 'సీఎన్‌బీసీ టీవీ18' ఏ రాష్ట్రానికి ప్రదానం చేసింది?
1) మహారాష్ట్ర 2) తెలంగాణ
3) గుజరాత్ 4) ఆంధ్రప్రదేశ్

29. 2017 మార్చి 28, 29 తేదీల్లో జీ-20 ఫ్రేమ్‌వర్క్ వర్కింగ్ గ్రూప్ (ఎఫ్‌డబ్ల్యూజీ) సమావేశాలకు ఆతిథ్యమిచ్చిన నగరం ఏది?
1) పనాజీ 2) న్యూఢిల్లీ
3) వారణాసి 4) భోపాల్

30. 2017 మార్చిలో అమెరికాకు చెందిన ఫైనాన్షియల్ మ్యాగజైన్ 'బ్యారన్స్', వరల్డ్ 30 బెస్ట్ సీఈవోల జాబితాను విడుదల చేసింది. దీనిలో చోటు దక్కించుకున్న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఎండీ ఎవరు?
1) దీపక్ పరేఖ్ 2) రానా కపూర్
3) ఆదిత్య పూరి 4) దీపక్ మిశ్రా

31. భారత క్రికెట్ జట్టు బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీని ఏ దేశాన్ని ఓడించి కైవసం చేసుకుంది?
1) వెస్టిండీస్ 2) ఇంగ్లండ్
3) న్యూజిలాండ్ 4) ఆస్ట్రేలియా

సమాధానాలు

1) 3; 2) 2; 3) 3; 4) 4;
5) 2; 6) 3; 7) 1; 8) 4;
9) 2; 10) 3; 11) 4; 12) 2;
13) 2; 14) 4; 15) 3; 16) 2;
17) 1; 18) 3; 19) 2; 20) 4;
21) 1; 22) 2; 23) 3; 24) 4;
25) 4; 26) 1; 27) 2; 28) 4;
29) 3; 30) 3; 31) 4

జీ-20

ప్రపంచంలోని 20 అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల కూటమే జీ-20 లేదా గ్రూప్ ఆఫ్ ట్వంటీ 20. ఇది 1999లో ఆర్థిక మంత్రులు, కేంద్ర బ్యాంకుల గవర్నర్ల సమావేశంగా ఏర్పడింది. అయితే 2008లో ఏర్పడిన ఆర్థిక మాంద్యం తర్వాత ఇది దేశాధినేతల శిఖరాగ్ర సదస్సుగా రూపాంతరం చెందింది. ఈ వేదికలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలోని ముఖ్యమైన అంశాలను చర్చిస్తారు. జీ-20లో అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చైనా, ఫ్రాన్స్, జర్మనీ, భారత్, ఇండోనేషియా, ఇటలీ, జపాన్, మెక్సికో, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణ కొరియా, దక్షిణాఫ్రికా, టర్కీ, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా దేశాలతోపాటు యూరోపియన్ యూనియన్ (ఈయూ) సంస్థకు కూడా సభ్యత్వం ఉంది. జీ-20 దేశాలు.. ప్రపంచంలో మూడింట రెండింతల జనాభా కలిగి ఉన్నాయి. ప్రపంచ జీడీపీలో 85 శాతం, ప్రపంచ వాణిజ్యంలో 80 శాతం వాటా కలిగి ఉన్నాయి. జీ-20 తొలి శిఖరాగ్ర సదస్సును 2008 నవంబర్‌లో అమెరికా రాజధాని వాషింగ్టన్ డి.సి.లో నిర్వహించారు.

12వ జీ-20 సదస్సు

12వ జీ-20 శిఖరాగ్ర సదస్సును 2017 జూలై 7, 8 తేదీల్లో జర్మనీలోని హాంబర్గ్ నగరంలో నిర్వహించారు.



ఈ సదస్సుకు సౌదీ అరేబియా రాజు సల్మాన్ మినహా మిగతా సభ్యదేశాల దేశాధినేతలు లేదా ప్రభుత్వ నేతల హాజరయ్యారు. సౌదీ అరేబియా తరపున ఆ దేశ మంత్రి ఇబ్రహీం అబ్దుల్ అజీజ్ అల్ - అసఫ్ పాల్గొన్నారు. సభ్యదేశాల నాయకులతోపాటు గినియా, నెదర్లాండ్స్, నార్వే, సెనెగల్, సింగపూర్, స్పెయిన్, స్విట్జర్లాండ్, వియత్నాం దేశాల నేతలు కూడా అతిథులుగా పాల్గొన్నారు. పలు అంతర్జాతీయ సంస్థల అధిపతులు కూడా హాంబర్గ్ సదస్సులో పాల్గొనడం విశేషం. వీరిలో ఐక్యరాజ్యసమితి, ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి, ఆహార వ్యవసాయ సంస్థ, అంతర్జాతీయ కార్మిక సంస్థ, ప్రపంచ వాణిజ్య సంస్థ, ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఆర్గనైజేషన్ ఫర్ ఎకనమిక్ కోఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ సంస్థల అధిపతులున్నారు.

హాంబర్గ్ సదస్సులో నేతలు ప్రధానంగా ఉగ్రవాదంపై చర్చించారు. ఉగ్రవాద స్థావరాలను సమూలంగా నిర్మించాలని, వాటికి నిధులు, ఆయుధాల సరఫరాను కట్టడి చేయాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదానికి సంబంధించిన సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవాలని, నిఘా వర్గాల మధ్య సమన్వయాన్ని పెంపొందించుకోవాలని ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి ఉగ్రవాదంపై తన గళాన్ని వినిపించారు. ఉగ్రవాదులను ప్రోత్సహిస్తున్న దేశాలపై గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఉగ్రవాద నిర్మూలన కోసం మోదీ 11 అంశాల కార్యాచరణ అజెండాను సదస్సులో ప్రతిపాదించారు.

ఉగ్రవాద వ్యతిరేక పోరాటంతోపాటు వాతావరణ మార్పులు, ప్రపంచ వాణిజ్యం, వలసల సమస్య, పెట్టుబడులు తదితర కీలకాంశాలపై సభ్యదేశాల నేతలు చర్చించారు. వాతావరణమార్పులు తప్ప మిగిలిన కీలకాంశాలపై సభ్యదేశాలు ఏకాభిప్రాయాన్ని సాధించగలిగాయి. వాతావరణ మార్పులపై కుదిరిన పారిస్ ఒప్పందాన్ని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యతిరేకిస్తున్నారు. హాంబర్గ్ జీ-20 సదస్సు సందర్భంగా ఐదు బ్రిక్స్ దేశాధినేతల అనధికార సమావేశం కూడా జరిగింది. ఈ సందర్భంగానే ప్రధాని మోదీ.. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌ను కలుసుకున్నారు. సదస్సుకు హాజరైన వివిధ దేశాధినేతలతో విడివిడిగా ద్వైపాక్షిక చర్చలు కూడా జరిపారు.

జీ-20 సదస్సులు

సంవత్సరం	ఆతిథ్య నగరం	దేశం
2008 నవంబర్	వాషింగ్టన్ డిసి	అమెరికా
2009 ఏప్రిల్	లండన్	యూకే
2009 సెప్టెంబర్	పిట్స్‌బర్గ్	అమెరికా
2010 జూన్	టోరంటో	కెనడా
2010 నవంబర్	సియోల్	దక్షిణ కొరియా
2011 నవంబర్	కేన్స్	ఫ్రాన్స్
2012 జూన్	లాస్‌కబోస్	మెక్సికో
2013 సెప్టెంబర్	సెయింట్‌పీటర్స్‌బర్గ్	రష్యా
2014 నవంబర్	బ్రిస్బేన్	ఆస్ట్రేలియా
2015 నవంబర్	అంతాల్యా	టర్కీ
2016 సెప్టెంబర్	హాంగ్‌జూ	చైనా
2017 జూలై	హాంబర్గ్	జర్మనీ

13వ జీ-20 శిఖరాగ్ర సదస్సును 2018లో అర్జెంటీనా రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లో నిర్వహించనున్నారు.

రాష్ట్ర జిడిపిలో రెండవ స్థానంలో ఉండి

- ఎమ్మెల్యే శివరామరాజు వెల్లడి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శివ

ఉండి, మనం న్యూస్: ఉండి నియోజకవర్గం రాష్ట్ర జిడిపిలో రెండో స్థానంలో ఉందని స్థానిక ఎమ్మెల్యే శివ అన్నారు. మండల పరిధిలో పాములపర్రు, ఉండి గ్రామాల్లో, ఇంటింటికి టిడిపి కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. తొలుత పాములపర్రులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పాములపర్రు, ఉండిలో పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సంవత్సరం జరిగిన సభలకు నక్కా చెన్నకేశవరావు, ముదునూరి విజయ కృష్ణంరాజులు అధ్యక్షత వహించారు. సభలో ఎమ్మెల్యే శివ మాట్లాడుతూ ఉండి నియోజకవర్గం రాష్ట్రంలో ఆదర్శనియోజకవర్గంగా ఉందన్నారు. రాష్ట్రం జిడిపిలో రెండవ స్థానంలో ఉందని వెల్లడించారు. నియోజకవర్గం అభివృద్ధికి ఒక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు. నియోజకవర్గంలో ఉన్న 72 గ్రామాల్లో పశువైద్యశాలలు, అంగన్‌వాడీ భవనాలు, మహిళ సమాఖ్యలు, నిర్మాణాలతో పాంట్లు ప్రతి గ్రామాలలో రక్షిత మంచినీరు అందించే ఉద్దేశ్యంతో ఆల్మబ్ ట్రీట్‌మెంటు ప్లాంట్లు నిర్మిస్తున్నామన్నారు. నియోజక వర్గంలో త్రాగునీటి సమస్య ఉందని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. సిసిరోడ్లు, గ్రావెల్ రోడ్లు, నియోజకవర్గంలో సుమారు రూ. 100 కోట్ల మేర నిధులు తీసుకొచ్చామన్నారు. కొన్ని ఆర్ అండ్ బి రోడ్లు పూర్తిగా వేశారన్నారు. గ్రామాల అభివృద్ధికి దాతల సహకారం మరువురానిదని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు వర్రి పైడియ్య, నరేంద్రబాబు, కేపన యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాను స్వచ్ఛభారత్‌గా తీర్చిదిద్దుదాం

రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి పైడికొండల మాణిక్యాలరావు

ఏలూరు, మనం న్యూస్ బ్యూరో : మహాత్మాగాంధీ కలలు కన్న పరిశుభ్ర భారతావనిని సాధించే లక్ష్యంగా భారతప్రధాని నరేంద్రమోదీ కృషి చేస్తున్నారని రాష్ట్రదేవాదాయశామంత్రి పైడికొండల మాణిక్యాలరావు చెప్పారు. ఆదివారం స్థానిక ఆర్‌అండ్‌బి గెస్టు హౌస్ ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని మంత్రి అధికారులతో, బీజేపీ కార్యకర్తలతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాణిక్యాలరావు మాట్లాడుతూ ప్రధాని మోదీ ఆశయాలకనుగుణంగా స్వచ్ఛనియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు నిరంతంర ప్రక్రియగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నామని మంత్రి అన్నారు. ప్రతి ఒక్కరినీ స్వచ్ఛభారత్‌లో భాగస్వామ్యంచేసి పరిసరాలు పరిశుభ్ర వాతావరణం నెలకొనేలా చర్లయు తీసకున్నామని మంత్రి చెప్పారు. పరిసరాలు పరిశుభ్రంగా వుంటేనే మన మనసులు స్వచ్ఛత పొంతుదుతాయని ప్రతి ఒక్కరూ వారంలో 2 గంటలు పరిసరాలు పరిశుభ్రంగా వుండేందుకు స్వచ్ఛభారత్‌లో పాల్గొనాలని మంత్రి పిలుపు నిచ్చారు. స్వచ్ఛభారత్‌కు మంచి స్పందన వచ్చిందని మరింత ఉత్సాహంగా ఈ కార్యక్రమాని ముందుకు తీసుకుపోతే పూర్తిస్థాయిలో స్వచ్ఛతను పొంది ఆరోగ్యవాతావరణాన్ని అందరూ పొందవచ్చనని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో కె. పెంటపాడు సర్పంచ్ చినబాబు, బీజేపీ నాయకులు నరిపేసోమేశ్వరరావు, కంచుమర్తి నాగేశ్వరరావు, షర్మిల రూపాదేవి, సంఘంనాయుడు చామనసూర్యచంద్రరావు, ఎజిపికె వెంకటేవ్వరరావు, జిల్లా ఇన్‌ఛార్జిగా జుల వెంకటనాయుడు, గాంధి ప్రసాద్, చామనసూర్యచంద్రరావు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, స్వచ్ఛసేవా సంస్థసభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆర్‌అండ్‌బి ఆవరణ శుభ్రం చేసారు. ఆర్‌అండ్‌బిలో షెటిల్ కోర్టును మంత్రి ప్రారంభించారు.